ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శనివారం, 04 జనవరి 2025 సంపుటి: 17 సంచిక: 247 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:41 AM , సూర్యాస్తమయం : 06:07 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,జనవరి3(ప్రజాజ్యోతి): వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా

మిగతా1 2లో..

లద్దాఖ్‌లోని సరిహద్దుల్లో చైనా స్థావరాలు

తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన భారత్

న్యూఢిల్లీ,జనవరి3(ప్రజాజ్యోతి): లద్దాఖ్‌లోని సరిహద్దు ప్రాంతంలో చైనా రెండు స్థావరాలను ఏర్పాటు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో చైనా ఆక్రమణలను ఎన్నడూ అంగీకరించ బోమని స్పష్టం చేసింది. ఇటువంటి చట్ట విరుద్ధ,

మిగతా 2లో..

చైనాలో మరో వైరస్ వ్యాప్తి

ఆస్పత్రులకు క్యూకట్టిన జనం

అప్రమత్తం అయిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ,జనవరి3(ప్రజాజ్యోతి): చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమోవైరస్... ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించ డం, శ్వాస తీసుకోవడంలో

మిగతా 12లో..

వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్రగా పూర్తి

అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం

రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం

ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు

రీజినల్ రింగ్ రోడ్డుపై సమీక్షలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్

మిగతా 2లో..

గత పదేళ్లలో భ్రష్టుపట్టిన పరిపాలన

అధికారంలోకి రాగానే గాడినపెట్టాం

అప్పుల కారణంగా మరిన్ని పనులు చేపట్టలేకపోతున్నాం

గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన వ్యవస్థను భ్రష్టు పట్టించిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించే ప్రయత్నం చేశామని ఉద్ఘాటించారు.. సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.

మిగతా 2లో..

రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొందపెట్టింది

రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాజ్యోతి): కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరీకరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా

మిగతా 12లో..

చదువుల తల్లి సాయిత్రిబాయి పూలే

ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

సావిత్రీ బాయి పూలేకు సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు

సామాన్యులను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

అధికారికంగా సాయిత్రిబాయి పూలే జయంతి : సీతక్క

హైదరాబాద్, జనవరి 3 (ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి

మిగతా 2లో..

ఇంటింటికీ తాగునీరు

గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కగా మంచినీటి వ్యవస్థ

రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్

ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు

జలమండలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో..

త్వరలోనే వందేభారత్ స్వీపర్ రైళ్లు

180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు

అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్

న్యూఢిల్లీ,జనవరి3(ప్రజాజ్యోతి): త్వరలోనే వందేభారత్ స్వీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

మిగతా 2లో..

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో అధికారులకు మళ్లీ పిలుపు

మరో రోజు విచారణకు పిలుస్తాం

8, 9 తేదీల్లో రావాలని అధికారులు ఆదేశం

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్ ను

మిగతా 2లో..

రెండు వేల మెగావాట్ల గ్రీన్‌ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి

డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క

భట్టి పర్యటనలో జగ్గారెడ్డి డుమ్మా

గ్రూపు విభేదాలు రాజుకుంటున్నాయని సర్వత్రా చర్చలు

సంగారెడ్డి,జనవరి 3 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల

రైతు భరోసాపై మరోమారు మోసంచేసే యత్నం

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఇది ప్రజాప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం

మిగతా 2లో..

మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

ప్రారంభించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ

మిగతా 12లో..

కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమ్మె విరమణ

సమస్యలపై టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం

నేటి నుంచి విధుల్లో చేరుతామని అధ్యాపకుల వెల్లడి

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. శనివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించింది. ప్రతినెలా ఐదో తేదీ లోపు జీతాలు, మహిళా టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలపై మంత్రి సీతక్క చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల ప్రతినిధులతో మంత్రి సీతక్క సచివాలయంలోని తన పేషీలో

మిగతా 12లో..

సంపాదకీయం

పథకాల అమలు పక్కాగా సాగాలి !

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, పక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్ధయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

మొదటిపేజీ తరువాయి..

ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పం దించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను ఈ నెల 7న హాజరు కావాలని ఈడీ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. హైకోర్టు తీర్పు తర్వాతే... కేటీఆర్ విచారణకు హాజరవుతారా లేదా అనే విషయం తేలే అవకాశం ఉంది.

ఇది ప్రజాప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టీ? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

రెండు వేల మెగావాట్ల గ్రీన్‌ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. అయితే సంగారెడ్డి జిల్లాలో ఏ అధికారిక కార్యక్రమం జరిగినా ముందుండే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సదరు మీటింగ్‌కు దుమ్మా కొట్టడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. జగ్గారెడ్డి మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై ఆ పార్టీ వర్గాల్లో విస్తృతమైన చర్చ జరుగుతున్నది. హైదరాబాద్ ఐఐటీలో ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకున్న కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి హాజరయ్యారు. అయితే ఈ ప్రోగ్రామ్‌కు జగ్గారెడ్డి మాత్రం అటెండ్ కాలేదు. దీంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు ముమ్మరమయ్యాయని, సీఎం పదవి కోసం భట్టితో పాటు మరికొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా కొద్ది రోజుల నుంచి పావులు కదుపుతున్నారని కాంగ్రెస్ నేతలే బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన జగ్గారెడ్డి అందుకే సదరు కార్యక్రమానికి హాజరు కాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. తనకు రెండో పవర్ సెంటర్‌గా ఎవరు ఉండొద్దనే కోణంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే జగ్గారెడ్డిని అటెండ్ కాకుండా అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ముసుముందు రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయోనని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. స్త్రీలకు చదువు అవసరం లేదనే మూఢనమ్మకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడ్డామని తెలిపారు.

వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

మొదటిపేజీ తరువాయి..

చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ పక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

గత పదేళ్లలో భ్రష్టుపట్టిన పరిపాలన

మొదటిపేజీ తరువాయి..

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కష్టకాలంలో బాధ్యతలు చేపట్టిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రంలో మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు అందరికీ తెలుసునని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఒక గొప్ప అవకాశం తమ ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంపై ఆధారపడి ప్రజల కోసం పనిచేసే వారికి ప్రతీ నెలా మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. అక్కడక్కడా కొన్ని సమస్యలు ఉన్నాయని అన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోవడంతో కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'ప్రతీ నెల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.18500 కోట్లు. ఇది ప్రభుత్వ అవసరాలకు సరిపోవడం లేదు. అన్నీ సక్రమంగా నిర్వహించాలంటే రూ.30వేల కోట్లు కావాలి. వచ్చే ఆదాయంలో రూ.6500కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర అవసరాలకు చెల్లిస్తున్నాం. మరో రూ. 6500 కోట్లు ప్రతీ నెల అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి. మిగిలిన రూ. 5500 కోట్లలో సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన పరిస్థితి. కనీస అవసరాలకు ప్రతీ నెల రూ. 22500 కోట్లు కావాలి. వచ్చిన ఆదాయంతో పోలిస్తే రూ.4000 కోట్లు తక్కువ పడుతోంది. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేర్చేది ఉద్యోగులే. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో సామాజిక మార్పును తీసుకొచ్చాం. ఆర్థికపరమైన మార్పులు తీసుకురావాలంటే ఇంకా కొంత సమయం పడుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పారదర్శకంగా ఖర్చు చేసేందుకు మీరు ఎలాంటి సలహాలు ఇచ్చినా తీసుకుంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'ప్రభుత్వ ఆదాయం ప్రతీ నెలా మరో రూ.4000 కోట్లు పెంచుకోవాలి. సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం మనది?ఆదాయాన్ని పెంచాలన్నా, పెంచిన ఆదాయం పంచాలన్నా మీ చేతుల్లోనే ఉంది. మీ సమస్యలు చెప్పండి? పరిష్కారానికి కార్యాచరణ చేపడతాం. ఈ ప్రభుత్వం మీ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరిస్తుంది. సమస్యల పరిష్కారానికి మీరు ధర్నాలే చేయాల్సిన అవసరం లేదు.

లద్దాఖ్‌లోని సరిహద్దుల్లో చైనా స్థావరాలు

మొదటిపేజీ తరువాయి..

బలవంతపు ఆక్రమణలు చేయడం వల్ల వాటికి చట్టబద్ధత కల్పించినట్లు కాదని పేర్కొంది. ఇదే అంశంపై దౌత్యమార్గాల ద్వారా చైనాకు తమ నిరసన వ్యక్తం చేసినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. 'చైనాలోని హోటాన్ ప్రాంతంలో కొత్తగా రెండు కౌంటీల నిర్మాణానికి సంబంధించిన ప్రకటన చూశాం. ఈ కౌంటీల్లో కొంత భాగం లద్దాఖ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని ఎన్నడూ అంగీకరించం. ఈ కొత్త కౌంటీల ఏర్పాటు అనేది ఈ ప్రాంతంలో భారత్‌కు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉన్న సార్వభౌమాధికారంపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇలా చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ డామ్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో భారత్ తొలిసారి స్పందించింది. దీనిపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ అంశంలో పారదర్శకతతోపాటు దిగువ దేశాలతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.బ్రహ్మపుత్రను టిబెట్‌లో యార్గంగ్ జాంగ్బో అంటారు. దీనిపై 13,700 కోట్ల డాలర్ల వ్యయంతో బృహత్తర డామ్‌ను నిర్మించాలని చైనా ఇటీవల నిర్ణయించింది. హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు వంపు తిరిగే చోట బ్రహ్మపుత్రపై ఈ డ్యామ్‌ను నిర్మిస్తారు. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలను ముంచెత్తేపోయే ప్రమాదం ఉందని భారత్ ఆందోళన చెందుతోంది.

మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

మొదటిపేజీ తరువాయి..

ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

ఇంటింటికీ తాగునీరు

మొదటిపేజీ తరువాయి..

గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్‌ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్‌స్టలెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ÷-రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. ల్గ÷దరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్‌స్టలెన్సీ

విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

జన్నారం జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్)

జన్నారం మండలం పొనకల్ పట్టణంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు

లర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు వెంకటేష్, రమేష్, నాగరాజు, 3 గిరి, శ్రీధర్, రాము, సతీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అక్క పెల్లిగూడ పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం!

జన్నారం :జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్):

జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం క్యాలండర్ ఆవిష్కరణ

జన్నారం జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):

జన్నారం: మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై రాజవర్ధన్ ప్రజాపక్షం

తెలుగు దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర ముఖ్యమైనదని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వార్తలను, సమాచారాలను , సమస్యలను సేకరించి ప్రజలకు తెలియజేసే వారే పాత్రికేయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజాపక్షం పాత్రికేయులు, యశోద భాస్కర్, పర్ల శంకర్ పాల్గొన్నారు.

మాంజ వాడకం నిషేదం నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు : బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్

బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి):

బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏసిపి హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి అంటే పండుగ తర్వాత చైనా మంజా వ్యర్థాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతోందని బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా, నిలువ, రవాణా చేసినా ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 03(ప్రజాజ్యోతి):

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు .

ఘనంగా సావిత్రి భాయి పూలే 194 జయంతి వేడుకలు

ప్రజాజ్యోతి న్యూస్:కాఫుజ్ నగర్ రూరల్:

సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండు గురే శ్యామ్ రావు మరియు వసాకే.హన్మంతు వారి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమ సమాజ స్తాపనకోసం, స్త్రీ విద్యకోసం, స్త్రీల అభ్యున్నతి కోసం మహిళా హక్కులకోసం పోరాడిన సాంఘీక విప్లవకారిని, బడుగుబలహీన వర్గాలకోసం,నిమ్న జాతుల వికాసం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా సాధ్వి సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. అదేవిధంగా మాలీలు ఆర్థికంగా సామాజికంగా విద్యా,ఉద్యోగ పరంగా చాల వెనుకబడి ఉన్నామని చెప్పారు. మాలేలు గత 30 సంవత్సరాల నుండి ఎస్.టి హోదా కొరకు ఎన్నో పోరాటాలు చేసిన ఎన్నో ప్రభుత్వాలు హామీలిచ్చి మోసం చేశాయని ఎద్దేవా చేశారు. మాళీలు ఎస్.టి హోదాకొరకు తిరిగి మలిదశ ఉద్యమానికి తయారు కావాలనిపిలుపునిచ్చారు. దీనికొరకు సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని, ఈ నెల 12 తారీఖున జిల్లా, రాష్ట్ర ఎన్నికలు ఉన్నాయి అని ఈ ఎన్నికలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో మాలీల ఉన్నా అన్ని గ్రామాలలో మాలి సామాజిక వర్గానికి చెందిన వారు పోటీ చేయాలని, దీనికి మాలి సంక్షేమ సంఘం అన్ని విధాలుగా సహరిస్తుందని తెలియజేశారు. ఈ

కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోర్లే బాబురావు, కొట్రంగి రామయ్య, వడ్గురే శ్రీహరి, శ్రీనివాస్, లేండుగురే శ్రీనివాస్, లేండుగురే పాండు, మరియు మాలి సంఘం నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

భారతీయ రిజర్వ్ బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

బెల్లంపల్లి,జనవరి 03(ప్రజాజ్యోతి):

మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ

రిజర్వ్ బ్యాంక్ క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్. ఎన్న%శీ%.అశోక్ మాట్లాడుతూ తాండూర్ మరియు భీమిని కన్నెపల్లి మండలాల్లో ఆర్థిక అక్షరసత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీమ్స్ పైనఆన్లైన్ మూసాల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మరియుఅంతర్గత ఫిర్యాదుల విధానముఅకౌంట్ ఓపెన్ సురక్షిత బ్యాంకింగ్ పద్ధతుల పైనబ్యాంకు పేరుపైనవివిధ బోగస్వ్యాపార సంస్థలఆగడాలను అది కట్టడమే లక్ష్యంగాఖాతాదాలకుఅవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంక్ ఆధీనంలోవినియోగదారులకు అన్ని రకాలవినియోగదారులకు అన్ని రకాలవినియోగదారులకు అన్ని రకాలవినియోగదారులకుఅన్ని రకాల బీమా సౌకర్యాలు,బంగారు ఆభరణాలపైరుణాలు,వ్యవసాయ రుణాలుపొదుపు సంఘాల రుణాలువంటి అనేకసేవలనురిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానిబంధన మేరకుఅందిస్తున్నట్టు తెలిపారు.మరియు సెంట్రల్ ఫర్ ఫైనాన్స్ కౌన్సిలర్స్ రవి మాట్లాడుతు ఆడపిల్లను పుట్టిన 0 టు10 సంవత్సరాలు లోపు పిల్లలకు సుకన్య సమృద్ధి యోజనచేయించుకోవాలనిఆన్లైన్ మోసాల పట్లఅప్రమత్తంగా ఉండాలని వారు అన్నారుప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్ని సౌకర్యాలు అన్ని ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బి రవి, షకీల్ భాయ్,అబ్బు , ఏజశ్ తదితరులు పాలుగొన్నారు.

సేవా జ్యోతి శరణాలయంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం, తాండూర్ మండల పరిధిలోని, రేచిని రైల్వేస్టేషన్ రోడ్ లో గల సేవాజ్యోతి శరణాలయం లో "సావిత్రి భాయి పూలే జయంతి"వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలు మాట్లాడుతూ, నాడైనా నేడైనా అభాగ్యుల విషయం లో అన్యాయం జరుగుతోందని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు పనిచేయడం లేదని, అందుకే తమకు ఉన్నంతలో నలుగురికి ఉపయోగపడాలని నిరంతరం సేవలు చేస్తున్న సేవాజ్యోతి శరణాలయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, నిర్భాగ్యులకు నిరాశ్రయులైన వారికి నిరంతరం తోడుండాలని, మతిస్థిమితం లేని మహిళలకు ఆశ్రయం కల్పించి ఆదరిస్తారని దాతలు ఎవరైనా ముందు కు రావాలని కోరారు, ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే ఫోన్ ఫే నెం:9666152321కు ఆర్థిక సహాయం అందించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడ సావిత్రి భాయి పూలే జయంతి రోజున "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అని తెలిపారు, ఆమె ఆశయాల

సాధనకు నిరంతరం కృషి చేస్తానని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేసారు,ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే జయంతి

కాగజునగర్ టౌన్, జనవరి 3 (ప్రజా జ్యోతి):

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు

సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఘననివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం అని మాలి సంఘానికి మాలి సమాజానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించడంతో పాటు బీసీలకు తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా అన్ని విద్యాసంస్థల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతిని ఘనంగా జరుపుకోవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల వాళ్లు రాజకీయాలకతీతంగా, బహుజన కులాలన్నీ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకొని విద్యా వ్యాప్తి కోసం,సమసమాజ నిర్మాణం కోసం, స్త్రీ విముక్తి కోసం ఆమె చేసిన సేవలను యావత్ ప్రపంచానికి తెలియజేయాలని కోరారు.

ఆపద సమయాలలో ఆపద్బాంధవుడు ఇంటర్ సెప్టర్

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిల ఆట కట్టడానికి నూతన ఆవిష్కరణ ఇంటర్ సె ప్టర్

అత్యవసరాల సమయాలలో స్పందించే సిబ్బందితో కూడిన వాహనం ఇంటర్ సెప్టర్

ఒక ఎఎస్ఐ, ముగ్గురు కానిస్టే బుళ్లు, ఇద్దరు మహిళ కానిస్టే బుల్ లతో నూతన ఇంటర్ సెప్టర్ వాహనం ప్రారంభం

జెండా ఊపి వాహనాన్ని ప్రారం భించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజా జ్యోతి)

జిల్లాలో అత్యవసర సమయా లలో స్పందించేందుకు, అసాం ఘిక కార్య కలాపాలన నివారిం చేందుకు, ప్రమాదాల నివార ణ, నేర

నివారణ నేరాలను త గ్గించేందుకు జిల్లా ఎస్పీ గౌస్ ఆ లం ఐపిఎస్ దూరదృష్టి ఆలోచ నలతో జిల్లాలో నూతన ఇంట ర్ సెప్టర్ వాహనాన్ని ప్రారంభిం చారు. శుక్రవారం స్థానిక పోలీ సు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యా లయం లో ఈ నూతన ఇంటర్ సెప్టర్ వాహనాన్ని జెండా ఊపి జిల్లా ఎస్పీ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. జిల్లాలో జరిగే నేరాలను అడ్డుకట్ట వేయడాని కి జిల్లా పోలీసు యంత్రాంగం ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక ఇంటర్ సెప్టెర్ వాహనాన్ని ఉప యోగించడం జరుగుతుంది. ఈ వాహనం లో ఉన్న సిబ్బంది ద్వారా ప్రమాదాలు నివారిం చేందుకు ఎక్కువగా ప్రమాదా లు సంభవించే హాట్ స్పాట్ ల వద్ద తగు నియంత్రణా చర్యల ను చేపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రాణ న ష్టం జరగకుండా ప్రమాదాలను అరికట్టే ప్రమాదం సంభవించే ముఖ్యమైన బ్లాక్ స్పాట్ వద్ద సిబ్బందిని కేటాయించి తగు జాగ్రత్త చర్యలను చేపడుతుం దని, మహిళల పట్ల అసభ్యక రంగా ప్రవర్తించే ముఖ్యమైన ప్రదేశాలు, జాతరలు, సమావే శాలు, సభలు, ప్రజలు గుమి గూడి ఉండే కార్యక్రమాల వద్ద సిబ్బంది

ఎలాంటి ప్రజల ఆస్తికి నష్టం కలగకుండా దొంగతనా లను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కేటాయించిన వి ధులను సక్రమంగా నిర్వర్తిస్తుం దని తెలిపారు. అత్యవసర స మయాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సందర్భాల లో అల్లరి మూకలపై అత్యవస రం గా స్పందించి నివారణ చ ర్యలను చేపడుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్పెష ల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టన సీఐలు సునీ ల్, కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్ట ర్లు డివెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఇంటర్ సెప్టర్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నిర్మల్ అర్బన్ జనవరి 03 (ప్రజాజ్యోతి)

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి

సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఏవో సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి, 3, జనవరి

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్ లో) 6,వ తరగతి నుంచి,10,వ తరగతి వరకు దరఖాస్తు

చేసుకోగలరని తెలిపారు, ప్రారంభం తేదీ, 6/1/2025 నుండి, 28/2/2025 వరకు, హాల్ టికెట్ డౌన్లోడ్,3/4/2025,) 6,10 తరగతుల వంకు, ఎంరీకు తేదీ,13/4/2025,నాడు, పరీక్ష జరుగు సమయము ఉదయం10:00 గంటల నుండి,12:00 గంటల వరకు,6 వ తరగతి) మరియు, 7,10, తరగతులకు మధ్యాహ్నం 2:00 గంటలనుండి, 4:00 గంటల వరకు నిర్వహించబడును, అడ్మిషన్ ఫీజు:- ఓసి విద్యార్థులకు 200రూపాయలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ , దివ్యాంగ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు, 125 రూపాయలు, చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు మరియు మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వబడును పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ బర్లు,9948597972, 6302205907, ఆన్లైన్ లింక్, **http:// Telanganams. Cgg. gov. in** లో దరఖాస్తులు చేసుకోగలరని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, సంగీత .

ఘనంగా మాత సావిత్రిబాయి పూలే జయంతి

నార్నూర్ జనవరి 03(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్నూర్లో మాత సావిత్రిబాయి పూలే

జయంతి సందర్భంగా ,"మహిళా ఉపాధ్యాయ దినోత్సవం "లో భాగంగా దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త మాత సావిత్రిబాయి పూలే కి ఘన నివాళులు అర్పించారుజిల్లా పాలన అధికారి తలపెట్టిన ఆరోగ్య కళాశాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది.తర్వాత విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు కార్యక్రమంలో డాక్టర్ ఈ రాజమణి, డాక్టర్ జె మనోజ్ వారి సిబ్బంది. కళాశాల ప్రిన్సిపల్ కేశవులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె బాలాజీ , అధ్యాపకులు ఉదయ్ కుమార్, వెంకటరమణ, .నరేష్, ఎల్ సుజాత, సుజాత, పుష్ప, జ్వాలందర్,ోధ నేతర సిబ్బంది: ఆడే కృష్ణవేణి, రుక్మిణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మైనర్లతో పని చేయించరాదు

నిర్మల్ అర్బన్ జనవరి 03 (ప్రజాజ్యోతి):

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ సబ్ ఇన్స్ పెక్టర్ సాధిక్ హుస్సేన్ తెలిపారు. ఆపరేషన్

స్మైల్-11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలో గల ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా, ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు. మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్ నరేందర్, సగ్గం రాజు, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుల్ లు ముత్యం, నరేష్, వజ్రమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

అడ్డాకుల, జనవరి 3 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కె.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం

సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మునగల శెట్టి బాలరాజు, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు, ప్రసాద్, దశరథ్ రాజు, బాలయ్య, దేవన్న, సురేష్, జీవరత్నం, గాలెన్న, ప్రేమ్ కుమార్, దినేష్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

సమాజ మార్పుకు స్త్రీ అక్షరాస్యతకు కృషిచేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే

– ఎస్‌డిఎంలా కాలేజ్ కరస్పాండెంట్ భాస్కర్

వనపర్తి, జనవరి 03 (ప్రజా జ్యోతి):
సమాజ మార్పుకు స్త్రీ అక్షరాస్యతకు తోడ్పడిన గొప్ప మహనీయురాలు గా సంఘసంస్కర్తగా సావిత్రిబాయి పూలే యొక్క ఆశయాలను కొనసాగిద్దామని ఎస్ డి ఎం లా కాలేజ్ కరస్పాండెంట్ భాస్కర్ అన్నారు. ఎస్ డి ఎం లా కాలేజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని శుక్రవారం కళాశాలలో గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల కరస్పాండెంట్ భాస్కర్, కళాశాల లెక్చలర్ నర్మద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ డి ఎం లా కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ మాట్లాడుతూ.. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీలకు విద్యను బోధించారు. 1848 లొనే పుణె లో మనువాద వ్యవస్థను

ఎదిరించి స్త్రీలకు విద్యను అభ్యసించేందుకు ప్రత్యేక స్కూలు ఏర్పాటు చేశారు. భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక సమాజ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ప్లేగు వ్యాధి వచ్చి మరణాలు సంభవించినప్పుడు ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఎనలేని సేవా కార్యక్రమాలు చేసి చివరికి అదే ప్లేగు వ్యాధి సోకి తను మరణించిందని తెలిపారు. సమాజ మార్పుకు స్త్రీ అక్షరాస్యతకు తోడ్పడిన గొప్ప మహనీయురాలు గా సంఘసంస్కర్తగా సావిత్రిబాయి పూలే యొక్క ఆశయాలను కొనసాగిద్దామని, ఆమె స్ఫూర్తితో మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎం లా కాలేజ్ విద్యార్థులు గోపాలకృష్ణ, జ్యోతి, శరత్, సుభాష్, భరత్, యశ్వంత్, బల్ రామ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా

గద్వాల,(ప్రజా జ్యోతి) జనవరి 03:గద్వాల జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి బహుజనసేన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక విప్లవకారిణి మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నత మహిళ రచయితసావిత్రిబాయిపూలే,మహాత్మజ్యోతిరావు పూలే భార్యగానే అందరికీ తెలుసు.కాని ఆమె మహిళా ఉద్యమ గొంతుక చైతన్య పతాక అన్న సంగతి కొందరికే తెలుసు.మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న రైతుదంపతులైన ఖండోజి నవ్‌సే పాటిల్, లక్ష్మీబాయి దంపతులకు సావిత్రిబాయి పూలే జన్మించారు.ఈ మహిళ గురజాడచెప్పినట్లుచరిత్రనే తిరగరాసింది.బ్రాహ్మణ ఆధిపత్యంకొనసాగుతున్న ఆ కాలంలో సంఘసంస్కరణకు బాటలు వేసింది. తొమ్మిదేళ్ల వయస్సులోనే పన్నెండేళ్ల మహాత్మ జ్యోతిరావును వివాహమాడారు భర్త సహకారంతో చదువుకుని 1848 మే 12న బహుజనుల కోసం పూనేలోనిబుధవార్‌పేట్‌లో మొదట పాఠశాలను ప్రారంభించారు.దేశంలోనే మొదటిఉపాధ్యాయురాలు అయ్యారు. ఛాందసవాదులు ఆమెపై దాడులు చేసినా భయపడలేదు.నాలుగేళ్లలో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచితవిద్యనుఅందించింది.అస్పృశ్యుల కోసం మంచినీళ్ల బావిని తవ్వించారు.వారి కోసం అహిల్యాశ్రమ్ అనే పాఠశాలను ప్రారంభించారు.1849లో పూలే దంపతులు సంఘబహిష్కరణకు గురయిన సామాజిక కార్యక్రమాలు ఆపలేదు. సమాజ సేవ ఒక పక్క ఉపాధ్యాయినిగా మరో పక్క కొనసాగుతూనే తనకలానికి పదను పెట్టి కవిత్వాన్ని రాశారు 1854లో కావ్యపూలే కవితా సంపుటిని తీసుకొచ్చారు.1860లో వితతంతువులకు శిరోముండనం చేయవద్దని క్షురకులను చైతన్య పరిచి వారితో ఉద్యమం చేయించి విజయం సాధించారు. 1868లోఅంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు.1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు,మూఢనమ్మకాల నిర్మూలన సతీసహగమనం రూపుమాపడం,వితతంతు పునర్వివాహం కోసం శ్రమించారు.1873 డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో వివాహం జరిపించారు. బ్రాహ్మణ విధవరాలి కుమారుడిని దత్తతకు తీసుకొని యశ్వంత్‌గా నామకరణం చేసి వారి ఆశలకు ఆశయాలకు అనుగుణంగా పెంచారు. 1870,1896 సంవత్సరాలలో కరువు కబళిస్తే సుమారు 2 వేల మందికి అన్నదానం చేశారు.వారు నిర్వహించే పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టారు.1890 నవంబర్ 28న భర్త మరణించడంతో తన భర్త చితికి తానే నిప్పంటించి సంప్రదాయాలకు చెల్లుచీటి వేశారు. 1891లో పావన కాశీసుబోధ్ రత్నాకర్ అనే మరో కావ్యాన్ని రాశారు. జ్యోతిబా భాషణే అనే నాల్గుసంపుటాలకు సంపాదకత్వం వ్యవహరించారు. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి రావడంతో తన కుమారుడితో కలసి చికిత్సకునడుంబిగించారు.ఈ క్రమంలోనే 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో మరణించారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేసింది.ఇటీవల పూనే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారు.చైతన్య పతాక సావిత్రిబాయి కళ్యాణదుర్గం స్వర్ణలత ప్రముఖ రచయిత్రి మన దేశంలో మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి కారణం సావిత్రిబాయి పూలేనే 1852లో మహిళా సేవా మండల్‌ను స్థాపించి మానవ హక్కులు సామాజిక సమస్యల గూర్చి చర్చించి,జెండర్ అసమానతలపై మహిళలలను చైతన్య పరిచారు అంతటి మహోన్నతురాలిని స్త్రీజాతి చైతన్య పతాక అనడంసముచితమనిపిస్తుంది.ఈతరానికి సావిత్రిబాయి పూలేను పరిచయం చేయాలి. డా.దండెబోయిన పార్వతి తెలుగుశాఖాధ్యక్షులు సిల్వర్‌జూబ్లీ కళాశాల శ్రమించి పని చెయ్యండి శ్రద్ధగా అధ్యయనం చేయండి,మంచి మార్గంలో నడవండి అన్నదిసావిత్రీబాయిపూలే నినాదం.అంతటి గొప్ప నినాదాన్ని జాతికిచ్చిన సావిత్రిబాయి జీవితాన్ని ఈ తరానికి పరిచయం చేయాలి.సమాజాన్నే మార్చిన ధీరవనిత మహిళా మార్గదర్శి,జాతి స్థితిగతుల్నే మార్చిన మహోన్నత రచయిత్రి సావిత్రిబాయి కలలు కన్న సమాజంఆదర్శవంతమైన సమాజం.ఏమహిళా సమస్యలుఎదుర్కొనకూడదని సంఘంలో గౌరవం కోల్పోకూడదని నిరంతరం తపించారు.ఆమె ఆశయాలు ఇంకా మిగిలిపోయాయి అవి నెరవేర్చేందుకు ప్రతి మహిళా కృషి చేయాలి అన్నారు.ఈకార్యక్రమంలోగంజిపేట కోళ్ల అంజి,పౌల్ రాజ్,సుధాకర్, ములకలపల్లి రాజు, మర్లబీడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
మహిళ విద్యాప్రదాతకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో
సావిత్రిబాయి పూలే కు నిజమైన నివాళి
నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి
ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ జనవరి 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
సమాజంలో నేటి మహిళలు సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాలని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అధికారికంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ మహానీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.. ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 194వ జయంతి సంధర్భంగా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆమెకిచ్చిన ఘనమైన నివాళి అని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.
కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయమని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందకుండా చేసిన కట్టుబాట్లను ఛేధిస్తూ 1848 లో దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, తదానంతరం 52

పాఠశాలలకు విస్తరింపజేసిన ఘనత ఆమెదేనన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సమష్టిగా పోరాటం చేసినట్లు, వితంతువులకు శిరోముండనం చేయడాన్ని వ్యతిరేకించి, ఉద్యమం నడిపి విజయం సాంధించిన ధీరవనిత అని కలెక్టర్ తెలిపారు. భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు మూలం అయిందని ఆనాడు ఆమె చేసిన ధైర్య సాహసానికి నేడు ఎంతో మంది మహిళలు ఉన్నత రంగాలల్లో రాణించి ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్క మహిళా ఆమె ఆశయాలకు అనుగుణంగా రాణించాలని కలెక్టర్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సూచించారు.సావిత్రిబాయి ఆశయాల సాధనకు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని ఆర్పించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రీబాయి ఆశయాల సాధనకు మహిళా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని,ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అదేవిధంగానాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ.... స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈరోజు కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించి పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానం చేసుకోవడం ఆమెకి ఇచ్చే నిజమైన గౌరవంగా భావించి భావితరాల బాలికల భవిష్యత్తుకు

మహిళా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ఈ సందర్భంగా కోరారు. అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈవో శాలువాతో సత్కరించారు. పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని కీర్తన సావిత్రిబాయి పూలే వేషధారణతో ఆకట్టు కోగా విద్యార్థిని కీర్తనను కలెక్టర్, ఎమ్మెల్యే, అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, వెంకటయ్య, శోభారాణి, వెంకటేశ్వర్లు, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, ప్రధానోపాధ్యాయురాలు లత మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మఖ్తల్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహణ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):
మహిళ అభ్యుదయ వాది మొట్ట మొదటి జాతీయ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194 వ జయంతిని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మఖ్తల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో చిత్ర పటానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాలు అర్పించారు.సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జుట్ల చిన్న హన్మంత్ మాట్లాడుతూ సమాజాన్ని విద్య ద్వారా ప్రేమను పంచి ప్రేమ స్వరూపిణి గా పేరుగాంచారు అని పురుషాధిక్యత సమాజాన్ని తీవ్రంగా వ్యతిరేకించి సమసమాజ స్థాపన ఆనాడే పూలే దంపతులు బీజం వేశారు అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే భారత దేశంలో మహిళలకు విద్య అందుబాటులో లేని సందర్భంలో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో విద్యను అభ్యసించి స్త్రీలు విద్యకు నోచుకోలేని ఒక విషాద సమాజంలో స్త్రీ విముక్తికి విద్య ఒక ఆయుధంగా పరిగణించి ఆధునిక విద్య నాటి మహిళలకు అందించి అనేక మంది స్త్రీల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు పేర్కొన్నారు. మహిళలు హక్కుల సాధనకు నేడు పోరాటం చేయడంలో పూలే దంపతులు సర్వం త్యాగం చేశారు అని నాటి సామాజిక సంప్రదాయ ఆచారాలు స్త్రీల సాధికారత కు అవరోధం గా ఉన్న సమయంలో పూనే లో బాలికల పాఠశాల నెలకొల్పడం నేటి బాలికల విద్య సంస్థలకు జీవం

పోసినట్లు అయ్యింది అని బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి ని రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారిక ప్రకటన చేయడం హర్షించ దగ్గ విషయం అని సారాయి హనుమంతు ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమనికి విచ్చేసిన సాయిలు మేస్త్రీ బిల్డర్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జుట్ల సాగర్, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి జగధీశ్,రిపోర్టర్ కావాలి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమాజం కోసం పనిచేయాలి

– భారత జాతీయ మహిళా సమాఖ్య కళావతమ్మ

వనపర్తి, జనవరి 03 (ప్రజా జ్యోతి):
సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఉమ్మడి జిల్లా

మాజీ అధ్యక్షురాలు ఈ కళావతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ఆఫీసులో ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళావతమ్మ మాట్లాడుతూ.. 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళా టీచర్ గా చదువులు చెప్పారన్నారు. 20 పాఠశాలలు స్థాపించి దళితులు బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. స్త్రీ విద్య ద్వారా దేశ పురోగతి సాధ్యమవుతుందని భావించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 ఆమె జన్మదినం సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ కో కన్వీనర్ శిరీష, నాయకులు జయశ్రీ, శ్రీదేవి, జ్యోతి, నాగమణి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ రామ్, శ్రీహరి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని.. కాపాడాలి

బి ఎల్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఎం గౌడ్.. ఆర్డిఓ మాధవికి వినతి పత్రం అందజేత

నాగర్ కర్నూల్ జనవరి 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
రియాల్టర్ల చేతిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని విముక్తి కలిగించి కాపాడి పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ పార్టీ బృందం పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారి అయిన శ్రీశైలం నాగర్ కర్నూల్ మెయిన్ రోడ్డులో సర్వేనెంబర్ 293 నాలుగున్నర ఎకరాల భూమి ఖస్రా పహాని 1954-1955 లో 2012-2013 వరకు ఆర్ఓఆర్ లో కూడా ప్రభుత్వ పోరంపోగు భూమిగా రెవెన్యూ దాస్త్రాల్లో క్లుప్తంగా ఉండగా అట్టి భూమిని కొంతమంది స్వలాభాల కొరకు యూసఫ్ పంతులు పేరుమీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తూ.. అచ్చంపేట ఆర్డిఓ మాధవికి కబ్జాకు గురైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని బిఎల్ఎఫ్ నాయకులు ఆర్డీవో మాధవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎం గౌడ్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న ప్రభుత్వ భూమి 293 సర్వే లో 16 మంది పేరిట ఈ సంవత్సరంలో ధరణిలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని పాస్ బుక్కులు పొందడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా గతంలో అచ్చంపేట ఎమ్మార్వో లుగా విధులు నిర్వహించిన కొంతమంది ఎమ్మార్వోలు పరోక్షంగా లేక రాజకీయ నాయకుల సూచన మేరకు చేశారా అని ఆయన దుయ్యబట్టారు. అన్యాక్రాంతమైన ఇట్టి ప్రభుత్వ భూమిని ఉన్నత రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి భూములు పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించి ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు నిర్మించి పేద ప్రజలకు ఇవ్వాలని ఆయన వ్యాఖ్యానించారు. బిఎల్ఎఫ్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి మంది నిరుపేదలతో ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వం స్పందించకపోతే అక్కడ పేద గుడిసెలు వేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని సంబంధిత ఉన్నత అధికారులకు బిఎల్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో పలు ప్రభుత్వ కుంటల్లో కూడా కొంతమంది తమ సర్వే నెంబర్లు అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో కూడా రియాల్టర్లు రోడ్డులు మరియు విలువైన ప్రభుత్వ కుంటలో కూడా రియాల్టర్లు 10 ప్లాట్లు కబ్జా చేసిన కుంటల్లో పట్టించుకునే రెవెన్యూ ఉన్నత అధికారులు కరువయ్యారు అని పట్టణ ప్రజలు నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఏది ఏమైనా.. ప్రభుత్వ భూములు వెలుగులోకి వస్తాయని అచ్చంపేట పట్టణ సీనియర్ సిటిజన్స్

అన్యకాంతమైన ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత ఇప్పటి ఉన్నత అధికారులకు.. పాలకులకు లేదా..? అని పట్టణ ప్రజల నుంచి పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. హైడ్రా ను నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా అమలు చేస్తే అన్యా క్రాంతమైన పలు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి పంబలి బాలస్వామి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

అడ్డాకుల పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

అడ్డాకుల, జనవరి 03 (ప్రజా జ్యోతి)
సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అడ్డాకుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందున తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీ.ఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 18 మంది మహిళా ఉపాధ్యాయులకు జడ్.పి.హెచ్.ఎస్ అడ్డాకుల పాఠశాల ఆవరణలో ఎంఈఓ వి.కురుమూర్త చేత ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ కురుమూర్తి మాట్లాడుతూ బాలికల విద్య కోసం, నిమ్నవర్గ, శూద్రుల హక్కుల కోసం, మహిళా సాధికారిత సాధించడానికి ఎన్నో అవమానాలు ఎదుర్కొని సాంఘిక సంస్కరణ ఉద్యమాలు చేసిన ధీర వనిత, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సన్మానం పొందిన వారిలో జ్యోతి, జి.హెచ్.ఎం.(అడ్డాకుల) రాజ్యలక్ష్మి, హెచ్.ఎం, (జడ్.పి.హెచ్.ఎస్ శాఖాపూర్) సరస్వతీ భాయి, పీఎస్ (హెచ్.ఎం శాఖాపూర్) ఉన్నత పాఠశాలల నుండి వి.మంజుల, (వ్యాయామ విద్య అడ్డాకుల) నీలిమ కుమారి, (రాచాల)శ్రీదేవి, (కందూరు) అరుణ, (కన్మనూర్) ప్రాథమిక పాఠశాలల నుండి భూదేవి, (అడ్డాకుల) సుమిత్ర, (శాఖాపూర్)చంద్రకళ, (పెద్దమునగల్ చెడ్) భాగ్యలక్ష్మి (కందూరు) కిరణ్మయి, (రామచంద్రాపూర్)మల్లీశ్వరి, (గుడిబండ) శాంతాబాయి (బలీదుపల్లి) రజిత (చౌదాయిపల్లి) లక్ష్మీ దేవమ్మ, (తిమ్మాయిపల్లి తాండ) సువర్ణ లత (బలిదుపల్లి) లత, (అడ్డాకుల) ఉన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేష్, జిల్లా కార్యదర్శి సుదర్శన్, కన్మనూరు జిహెచ్ఎం వి ప్రకాష్, టీ.ఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు నాగమద్దిలేటి, ప్రధాన కార్యదర్శి చిన్నయ్య, ఉపాధ్యక్షులు బాలచంద్రుడు, సువర్ణ లత, కోశాధికారి రామచంద్రయ్య, లతోపాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 03 (ప్రజాజ్యోతి): నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఘనపూర్ స్టేషన్ డి.యస్ వెంకన్న కార్యాలయ సిబ్బందితొ కలిసి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డి.ఎ.ఒ. వెంకన్న నాయబ్ తహశీల్దార్లు టి.క్రాంతికుమర్, సునంద, సీనియర్ సహాయకులు,శ్రీప్రియ, ఆర్.డి.ఒ.సి.సి. ఉపేందర్. జూనియర్ సహాయకులు శ్రీనివాస్, వంశి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

తొర్రూరు, జనవరి 3 (ప్రజా జ్యోతి) తొర్రూరు మండలం పోలేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను ఆదర్శ పాఠశాల కమిటీ పక్షాన, పాఠశాల పక్షాన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమా,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమ్మ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు,మహిళా ఉపాధ్యాయురాళ్లు స్వాతి,సుమలత,ఝాన్సీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి పెండింగ్ వేతనలు వెంటనే ఇవ్వాలి

*** టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి**

కొత్తగూడ జనవరి3 (ప్రజాజ్యోతి) కొత్తగూడ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ అనుబంధం హెచ్-106)రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు కొత్తగూడ ఎంపీడీఓ కు పెండింగ్ వేతనాల కోసం నేడు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం తమ జీవితం ను క్రొవత్తిలా కరిగిస్తున్న జీపీ సిబ్బందికి 6నుండి 12 నెలలు జీతాలు పెండింగ్ ఉన్నాయని అన్నారు. 51వ జిఓను సవరణ చేసి 2024 జనాభా కు అనుగుణంగా సిబ్బంది సంఖ్య ను పెంచాలని అన్నారు. ఉన్న వారిపై పని భారాన్ని తగ్గించాలని అన్నారు, ఒకటో తారీఖున అందరికి జీతాలు ఇచ్చినట్టుగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. జీపీ సిబ్బంది జేఏసీ అధ్యర్యం లో దశల వారి ఉద్యమం చేసినా ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలపై సమరశీల పోరాటాలు ఐక్యంగా నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సంయుక్త మండలాల అధ్యక్షుడు గుండె శ్రీను, ప్రధానకార్యదర్శి ఈసం కాంతారావు, ఉపాధ్యక్షులు మిడత పల్లి రవి, తో పాటు గా , రాజయ్య, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు .స్పందించిన ఎంపీడీఓ పరిశీలన చేసీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గణపురం ప్రజా జ్యోతి జనవరి 03 ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త ,మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3వ తేదీని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని నిర్ణయించిన తరుణంలో చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు పాఠశాల యాజమాన్యం 25 మంది మహిళ టీచర్లను గౌరవిస్తూ, శాలువా లతో పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమ కారిణి అని, ప్రతి మహిళా టీచర్ ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు తల్లి వలె ఆటలు, పాటలు నేర్పిస్తూ వివిధ రకాల కృత్యాధార బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం చాలా అభినందనీయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ములుగుపల్లి విద్యార్థులకు క్రీడ దుస్తుల పంపిణీ

మహాముత్తారం, జనవరి 3. ప్రజాజ్యోతి సూర్య కిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ ఆధ్వర్యంలో ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. స్త్రీ విద్య వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎనలేనివని ప్రతి బాలిక చదువుకొని విద్యావంతులు కావాలని సూచించారు. చదువు యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు.సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలకు గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు క్రీడా దుస్తులతో పాటు విజ్ఞాన విహారయాత్ర కి తీసుకు వెళ్ళడం తో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సూర్యకిరన్ సొసైటీ భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల పిల్లలకు సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. సూర్యకిరన్ వెల్ఫేరు సొసైటీ అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థులు ప్రాథమిక దశ నుండే కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు,పాఠశాలకు సమాజానికి తగిన పేరు తేవాలని తెలిపారు. భవిష్యత్తులో ములుగుపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య కిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సూర్య కిరణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చంద్రమౌళి చంద్రారెడ్డి ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్ కామిడి సతీష్ రెడ్డి,పెనుకల యాదగిరి, డి. సుధాకర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంపంగి సదయ్య,నాగరాజులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకున్న చంద్రకళ

మహాముత్తారం,జనవరి 3. ప్రజాజ్యోతి మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రకల జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డుల కార్యక్రమంలో భూపాల్ పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి జిల్లా విద్యాధికారి రాజేందర్,సెక్టరియల్ అధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అవార్డు అందుకున్నారు. సుమారు 26 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థులను ఉన్నత పౌరులుగా ఎదగడానికి కృషి చేసారని అన్నారు.ములుగుపల్లి పాఠశాలలో వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. ములుగుపల్లి పాఠశాల సోషల్ టీచర్ చంద్రకల జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి పెనుకుల యాదగిరి, గొంతి సుధాకర్ రెడ్డి,వెంకటేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయురాలు కొంకలా గీత రెడ్డి,సంపంగి సదయ్య నాగరాజు,రాజు లు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

*** సంగెం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళిల్పించిన బిసి నాయకులు**

పూలే స్ఫూర్తితో...

సంగెం,(ప్రజాజ్యోతి): ఆధునిక భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక సంఘసంస్కర్త,మహిళ అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి,కుల వివక్ష,పితృ స్వామిక పీడలపై పోరాడిన వీరనారి సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే అని,జ్యోతిరావు పూలే సామాజిక సంఘ సంస్కర్త మండల కార్యదర్శి కోడూరి వెంకట్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే సామాజిక సంఘసంస్కర్త మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బీసీ,ఎస్టి యువ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలు వేశారు.ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ..మహిళా విద్యకు అద్యురాలుగా నిలిచి,సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించడం అభినందనీయమనన్నారు.భారత సమాజంలో చరిత్రత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని పేర్కొన్నారు.లింగ వివక్ష,కుల అసమాన తలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఆమె సతీమణి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లేపు శ్యాం సుందర్,సంగెం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్,ఏఐసిసి ఎన్రోలు సభ్యులు కడారి శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు,అవినాష్ నాయక్,పులి సాంబయ్య,రవి,రామకృష్ణ,ముప్పు నాగేష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

- జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మరిపెడ,జనవరి03(ప్రజాజ్యోతి) పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య అధికారి డాక్టర్ గుగులోతురవిఅన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.దోమలు నీటి నిల్వల్లో వృద్ధి చెందుతాయని,దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతోపాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంఎల్ హెచ్ పి సిరి, సూపర్వైజర్లు సుదర్శన్, ఆచార్యులు, ఏఎన్ఎం ఝాన్సీ, జనవికాస సంస్థ మండల కోఆర్డినేటర్లు గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర డోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి,లలిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదాం



బచ్చన్నపేట జనవరి 03(ప్రజాజ్యోతి): చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదామని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ లోని మల్లు స్వరాజ్యం కాలనీలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి కర్రె మమత,కొమ్ము సిరిష,లు మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే భారతదేశానికి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకు పోతామని అన్నారు.

సావి త్రిబాయి పూలే శూద్రులు అస్పృస్యులు పేదలు అంటరాని కులాలుగా అగ్రకుల పెత్తందారులు భూస్వాములు దొరలు రజరికాలు వీరందరూ కలిసి పేదలు చదివితే చదివిన వారి కి చెవుల సీసాలు పోసి చదువు కోకుండాచేసినవారికి అనగారిన వర్గాలను ఏకం చేసి వారికి చదువు చెప్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె ఆశయా లను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళ మణులం దరూ ముందుకు రావాలని అందరికీ విద్య అందే విధంగా మహిళలంతా ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపో యే విధంగా మహిలలు పోరాటాలకు ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూరి కవిత,కర్రె పరమేశ్వరి, ఎనగందుల స్వప్న, ముక్క పద్మ,లక్కపల్లి సౌభాగ్య, తు డుం అనిత, గుడ్ల హేమలత, తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ పెంపు పట్ల రైతులు హర్షం

టేకుమట్ల జనవరి 3 ప్రజాజ్యోతి న్యూస్ దేశవ్యాప్తంగా రైతన్న లకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ. 6 వేల నుండి 10 వేలకు పెం చడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టేకుమట్ల మండల బిజెపి ప్రధానకార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున టేకుమట్ల మండల కేంద్రంలో వారు మాట్లా డుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతన్న ల కోసంఅనేకసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అవి సమ ర్థవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు.ప్రకృతి వైపరీ త్యాలతో తల్లడిల్లుతున్న రైతన్నలను ఆదుకోవడానికి ఫసల్ బీమాపథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీని పరిధిని కూడా పెంచిందన్నారు.దీనికి 69,515 కోట్లు కేటాయించింది అనితెలిపారు.ఈపథకంతో నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది అనిఅన్నారు.రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నలను గుర్తించి 2025 మొదటి కేంద్ర క్యాబినెట్ భేటీని రైతు సంక్షేమం శ్రేయస్సు కోసం అంకితం చేయడం బిజెపి ప్రభుత్వం గొప్పతనం అనిఅన్నారు.

ఉపాధ్యాయునులను సన్మానించిన బి.సి. మహిళా నాయకురాలు పద్మ

రాయపర్తి ,జనవరి 3, ప్రజా జ్యోతి. రాయపర్తి మండల బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయును లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బీసీ మహిళా మండలి నాయకురాలు బొట్ల పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం మహిళలను గుర్తించడం గర్వకారణమన్నారు. మండలకార్యక్రమంలోబోట్ల లక్ష్మీ శ్రీనివాస్, గజ్వేల్లి అనంత ప్రసాద్, పాము మనోహర్, ముద్ర పోయినా వెంకన్న, నాగార్జున, బీసీ యూత్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ బూత్ కమిటీ ఎన్నిక

గణపురం ప్రజాజ్యోతి జనవరి 03 గణపురం మండల కేంద్రంలోని 141 వ బూత్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా పెండ్యాల శ్రీకాంత్, బూత్ సెక్రటరీగా దుప్పటి అజయ్ వర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు బిజెపి మాజీ మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య గారు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య గారు బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి బిజెపి మండల ఉపాధ్యక్షులు చింత రెడ్డి పాపి రెడ్డి గారు బిజెపి మండల నాయకులు దూడపాక సతీష్, బోసగాని రాజశేఖర్,జన్నే పవన్ కళ్యాణ్, కొయ్యల అంబేద్కర్ ఇంజపెల్లి ఋషి పాల్గొన్నారు

లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.

రాయపర్తి ,జనవరి 3, ప్రజా జ్యోతి. మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉమా రవి చంద్ర మాట్లాడుతూ సంఘసంస్కర్త మహిళ అభ్యున్నతి కృషి చేసిన మహా మనిషి సావిత్రిబాయి పూలే వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని జీవో విడుదల చేయడం హర్షనీయమన్నారు. మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రవిచంద్రన్ హెచ్ఎం ఉమా దేవిని ఉపాధ్యాయులు సత్కరించారు. ఉపాధ్యాయులు సబితా ,స్వర్ణలత, అన్నపూర్ణ, అనురాధ ,భాగ్యలక్ష్మి ,స్వాతి, జ్యోతి ,శ్వేత, పూజ ,జరీనా , స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

పాల్గొన్న కలెక్టర్, అధికారులు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నల్గొండ జిల్లా కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోతిలాల్, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

మహిళల అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే

మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్

తుంగతుర్తి, జనవరి 3, (ప్రజా జ్యోతి):
మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష పితృస్వామిక పిడలపై పోరాడిన వీరనారి సావిత్రిబాయి పూలే అని తుంగతుర్తి మాజీ ఎంపీపీ కవితా

రాములు గౌడ్ అన్నారు.సావిత్రి భాయి పూలె 194వ జయంతి సందర్భంగా శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రం లో సావిత్రి భాయి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ...సావిత్రిభాయి తన భర్త జ్యోతి బాపూలె అడుగు జాడలో నడుస్తూ మహిళల ఉద్ధరణ కు పాల్పడిన త్యాగశిలి అని తెలిపారు.వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేయాల్సిన బాధ్యత మనందరిమీద ఉంది అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,గ్రంధాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్,జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,గుండగానీ దుర్గయ్య,తడకమళ్ల రవికుమార్,ఉప్పుల నాగమల్లు జువ్వాజీ వెంకటేష్,గోపగాని వెంకన్న,సాయి కిరణ్, వెంకటేష్,మల్లేష్,అనిల్, పులుసు వెంకట్ నారాయణ.తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నడిగూడెం, జనవరి 3, ప్రజా జ్యోతి:
బహుజన చైతన్య స్ఫూర్తిప్రదాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు కొల్లు

లక్ష్మీ నర్సమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నడిగూడెం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి,సమానత్వానికై పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా అధ్యాపకులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.షేక్ జాన్ పాషా, కే.శ్రీధర్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే 193వ జయంతి

యాదాద్రి భువనగిరి జనవరి 03(ప్రజాజ్యోతి)
జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్,బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య ,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అన్నింటికీ మూలాధారం సైన్సే

- జీవన శైలిని సైతం మార్చే శక్తి సైన్స్‌కు ఉంది
- ప్రతి అంశానికి సైన్సు, గణితాలు పునాది వంటివి
- విద్యార్థులు ప్రతిరోజు ఒక్క పేజీ అయిన చదవడం అలవాటు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిద్దాం
- నల్గొండ కూడా సైన్స్ వల్లే అభివృద్ధి చెందింది
- విద్యార్థుల మదిలో సైన్స్ బోధన చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఉపాధ్యాయులు బోధించాలి
- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ప్రపంచంలో అన్నింటికీ మూలాధారం సైన్స్ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సావిత్రిబాయి పూలే జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ అన్నది ప్రతిచోట, ప్రతిరోజు ఉంటుందని తెలిపారు. జీవనశైలిని సైతం మార్చే శక్తి సైన్స్ కు ఉందని, రిలేటివిటీ థియరీ కి సైన్స్ పునాది వేసిందని అన్నారు. ప్రపంచంలో ప్రతి అంశానికి సైన్సు, గణితాలు పునాది వంటివి అని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు సైన్సు, గణితానికి సంబంధించి కనీసం ఒక్క పేజీ అయిన చదవడం అలవాటు చేసుకోవాలని, దీనివల్ల జీవనశైలిని మార్చుకోవచ్చని అన్నారు. కొన్ని రోజుల తర్వాత ఇదే జీవనశైలిగా మారుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైన్స్ అభివృద్ధి కి మంచి వాతావరణం ఉందని, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిద్దామని పిలుపునిచ్చారు. అందరూ సైన్స్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, సైన్స్ టెంపర్ పెరగాల్సిన అవసరం ఉందని, సైన్స్ లో వస్తున్న చాలెంజీలను ఎదుర్కొనే విధంగా తయారు కావాలని తెలిపారు. సైన్స్ తోనే అన్ని అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యంగా ఎంతో వెనుకబడిన నల్గొండ ప్రాంతం సైన్స్ వల్లనే అభివృద్ధి అయిందని, ఇప్పుడు నల్గొండలో ఏటుచూసిన అభివృద్ధి స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మదిలో సైన్స్ బోధన చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా బోధించాలని తెలిపారు. సివి రామన్ చెప్పిన కొటేషన్ ను ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేస్తూ నా మతం సైన్స్. నేను సైన్స్ ని నమ్ముతానని సి వి రామన్ తెలియజేశారన్నారు.

జనవరి 3 ను ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతితో పాటు, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించునందున ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. మున్సిపల్ లో చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను బయటికి తీసేందుకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని, వినడం కన్నా ప్రాక్టికల్ గా చూడడం ద్వారా ఎక్కువగా నేర్చుకోవచ్చని, విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి స్వాగతోపన్యాసం చేశారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి, ఉప రవాణా కమిషనర్ వాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు రోడ్డు భద్రతపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనను ముఖ్య అతిథులు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులు సైన్స్, గణితం, పర్యావరణం పై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమం ప్రారంభం లో బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

కెసిఆర్ ముందు చూపుకు నిదర్శనం

కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం.. కాలేశ్వరం కట్టడంతోనే చెరువులు కళకళ

అంగట్లో దొరికిన బిడ్డను నా బిడ్డ అని ఎత్తుకొని మరుస్తున్న దుస్థితి కాంగ్రెస్ నాయకులది

యాదాద్రి భువనగిరి/ఆత్మకూర్ ఎం జనవరి 3 (ప్రజా జ్యోతి): ఈ సందర్భంగ కాళేశ్వర జలాలను అందించిన కేసీఆర్ గారి

నాడు కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ కొండపోచమ్మ బస్వాపూర్ రిజర్వాయర్ ఇవి నిండి ఈరోజు ఆత్మకూర్ మండల కేంద్రానికి చేరుకున్న కాలేశ్వరం నీరు ఈరోజు మండల కేంద్రంలో ఉన్న వివిధ గొలుసు కట్టు చెరువులు నిండుతున్నవి అంటే కారణం కేసీఆర్ కాలేశ్వరం నిర్మించడంతోనే కేసీఆర్ ముందుచూపు వల్ల ఈరోజు చెరువులను నింపడం జరిగింది.కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ మాటలు చెప్పి అధికారంలోకి రావటం తప్ప వాళ్ళు చేసింది ఏం లేదు.. కాలేశ్వరంనిర్మాణానికి 90.000 కోట్లు ఖర్చు అయితే లక్ష కోట్లు అవినీతి జరిగిందని ఆరోపణ చేయడం సిగ్గుచేటు సిఎం రేవంత్ ప్రజలను రైతులను మోసం చేస్తూ ఉన్నారు. ఆడపిల్లలకు తులం బంగారం లక్ష రూపాయలు అని చెప్పి, రైతులకు 15వేల రైతు భరోసా అని చెప్పి రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అదేవిధంగా కేసీఆర్ ప్రభుత్వం పోయినప్పటి నుండి రైతులు ప్రజలు చాలా బాధపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు వంట వండిన తర్వాత గంటె తిప్పినట్టు అన్న చందంగా ఉంది.

చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, మాజీ ఎంపీటీసీ కవిత, అరుణ, ధనలక్ష్మి, అబ్బ సాయిలు, నాతి రాజు, స్వామి అజీముద్దీన్, విజయ్ రాంబాబు,శ్రీహరి,అహ్మద్ బూడిది వెంకన్న, స్వామి లింగయ్య, ఉపేందర్ రెడ్డి మాద సత్తయ్య, ఉపేందర్ రాజు,సతీష్,ఉప్పలయ్య మరియు రైతులు పాల్గొన్నారు

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

మండల వ్యాప్తంగా పూలదండలతో గణ నివాళులు

చింతపల్లి జనవరి 03 (ప్రజాజ్యోతి)
చింతపల్లి మండల వ్యాప్తంగా సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోతో పాటు వివిధ కార్యాలయాల్లో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి గణ నివాళులు అర్పించారు.చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పలువురు మాట్లాడుతూ మహిళాలను అక్షరాస్యులను చేసేందుకు సావిత్రి బాయి పూలే చేసిన మరువలేనిదనీ కొనియాడారు.పూలే జయంతి సందర్భంగా జనవరి 03 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని పలువురు ఉపాధ్యాయునీలు ఆనందం వ్యక్తం చేశారు.భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు ఆమె పునాది వేశారన్నారు.మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు ఆమె జీవితాన్ని అర్పించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంబాలపల్లి శేఖర్,ఉపాధ్యక్షులు

చెట్టిపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి ఏడుకొండలు,మాజీ అధ్యక్షులు చెట్టిపల్లి చిరంజీవి,గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన హామాలీల రేట్ల జీవో విడుదల చేయాలి

నాంపల్లి,జనవరి,03(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని సివిల్ సప్లయి గోడౌన్ ముందు సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమ్మె 3 వ రోజు కు చేరుకుంది. సమ్మె లో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. గతంలో సివిల్ సప్లయి కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవో అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రెట్ల జీవో అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడీ సెంటర్లకు ఎండిఎం పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిషనర్ అన్నారు. ఒప్పుకున్న రెట్ల ఒప్పంద మూడు నెలలు ఐనా అమలు చెకపోవడం ఏంటని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలతో సహా ఒప్పంద జీవో ను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులకు 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె కొనసాగుతుందని ఆయన తెలియచేశారు. సివిల్ సప్లై అధికారులు అంగీకరించిన విధంగా క్వింటాల్ ఎగుమతి దిగుమతి 29 రూపాయలు వెంటనే చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియార్స్ తో సహా మొత్తం డబ్బులు విడుదల చేయాలని ఆయన కోరారు అగ్రిమెంట్ కాలపరిమితి ముగి సి

సంవత్సరం దాటిన నేటి కూడా కొత్త రేట్లు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే జీవో విడుదల చేసి సమ్మే విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలిన్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, నాంపల్లి మేస్త్రి కృష్ణయ్య ,పూల శ్రీనివాస్, రఘు, ఆనంద్ ,విజయ్ రామలింగం, మోహన్, సైదులు, అంజి, శివ, గణేష్, అయోధ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

28వార్డు లో ఉన్న అంగన్వాడీ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన సూపర్వైజర్ నర్మదా

భువనగిరి,జనవరి 3(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లో ని బీచ్ మహేల్లా 28వ వార్డు లో ఉన్న అంగన్వాడీ,సెంటర్ నుడి డబ్ల్యూఓ నర్సింహ రావు ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేసిన సూపర్వైజర్ నర్మదా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,కాలం చెల్లిన వస్తువులు,వినియోగించకూడదని ప్రతి రోజు అంగన్వాడీ కి వచ్చే చిన్నారులకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని, అన్నారు. అదే విధంగా చిన్నారులకుచదువు తో పాటు,ఆట పాటల తో ఉత్తేజ పరచాలని కోరారు.చిన్నారులకు అందించే

బాలామృతం,గుడ్లు కుర్కూరే ఇతర,పదార్థాలను ఖచ్చితంగా తనిఖీ చేసి అందించాలని అన్నారు.అలాగే అంగన్వాడీ సెంటర్ లో వచ్చే చిన్నారుల పట్ల శ్రద్ధ వహించాలని ఏదైనా జరిగితే ఉపేక్షించేది లేదని కాలం చెల్లిన పదార్థాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అంగన్వాడీ సెంటర్ లో అన్ని సక్రమంగా ఉన్నాయని చిన్నారుల పట్ల శ్రద్ధ వహిస్తున్న టీచర్ వసంత ను సూపర్వైజర్ అభినందించారు. అలాగే బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు,మాట్లాడుతూ మేము మా చిన్న పిల్లలను అంగన్వాడీ లో చేర్పించామని ఇక్కడ చిన్నారులను తమ సొంత వాళ్ళ లాగా చూసుకుం టారని టైం కి మంచి ఫుడ్ అందిస్తారని సెంటర్ ను చాలా పరిశుభ్రత గా ఉంచుతారని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ వసంత ఆయా, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన ముస్లిం పెద్దలు

నడిగూడెం, జనవరి 3 ,ప్రజా జ్యోతి:
కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్ ను గ్రామ ముస్లిం పెద్దలు, యువకులు శుక్రవారం

ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉన్నదని రైతుల సమస్యలను పరిష్కరించి వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి చేస్తూ.. ప్రజలకు మరింత సేవ చేసి గ్రామానికి, మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. పార్టీని నమ్ముకుని పని చేసిన వ్యక్తికి చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర మంత్రివర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్కే రియాజ్, జలాలుద్దీన్, జానీ, షరీఫ్, మున్నా, ఇమామ్, రషీద్, జానీ మియా, గౌసు,ఫయాజ్,దస్తగిరి, ఇస్మాయిల్, ఆసిఫ్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు కింద చేపట్టే పనులకు దరఖాస్తు చేసుకోండి

నడిగూడెం, జనవరి 3 ,ప్రజా జ్యోతి:
ఉపాధి హామీ పనుల కింద మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టే పనులకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీఓ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.కోళ్ల ఫారం, భూమి చదును చేయ పనులు, పశువుల కొట్టాలు,చేపల చెరువులు, నాడేపు కంపోస్టు పిట్ లు,పొలాల వద్దకు వెళ్లే రోడ్డు పనులు చేపట్టనున్నట్లు. సన్న, చిన్న కారు రైతులు గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు దరఖాస్తులు అందించాలని తెలిపారు.

ఏమ్మేల్యే,ఏమ్మేల్సి లను గిడ్డంగుల ప్రారంభానికి రావాల్సిందిగా కోరిన బినోల పాలకవర్గం

* బోదన్ ఏమ్మేల్యే చేతుల మీదుగా బినోల సోసైటి క్యాలేండర్ ఆవిష్కరణ చేసినా పాలకవర్గం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలేండర్ ను శుక్రవారం రోజున హైదరాబాదులోని బోదన్ ఏమ్మేల్యే నివాసంలో ఆయన చేతుల మీదుగా క్యాలేండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది..ఈ సందర్భంగా సంఘ ఆధ్యక్షులు మగ్గరి హన్మండ్లు గారు మా సంఘంలోని సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన 127 మంది రుణమాపి మరియు రేండు లక్షల పైన ఉన్న రైతుల యొక్క రుణమాపి తోందరగా ఆయ్యేలా చూడాలని ఏమ్మేల్యే దృష్టి కి తిసుకు వేల్లడం జరిగిందన్నారు.లింగాపూర్, నాళేశ్వర్ గ్రామంలో ప్రారంభానికి సిద్దంగా ఉన్న ఎరువుల గిడ్డంగులను ఆదివారం రోజున ప్రారంబిస్తామని ఇట్టి ప్రారంభానికి ఏమ్మేల్యే సుదర్శన్ రేడ్డి గారిని మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఏమ్మేల్సి కల్వకుంట్ల కవితను ప్రారంభానికి విచ్చేయవల్సిందిగా కోరుతు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,నిజామాబాద్ మార్కేట్ కమిటి వైస్ చైర్మన్ జంగిటి రాంచదర్,సోసైటి ఊపాధ్యాక్షులు ఖాజా ఆశమెద్దిన్,పాలకవర్గ సభ్యులు విజయ్,ఆంజాగౌడ్,ప్రదిప్ రావు,బాలుచందర్,రమణా రావు,నవిన్ రావు,గంగాదర్,సంపూర్ణ శ్రీనివాస్,సీఈవో రమేష్ గార్లు ఉన్నారు

ఎర్ర పహాడ్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి) తాడ్వాయి మండలంలోని ఎర్ర పహాడ్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహిం చారు. గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గైని రాజ లింగం మా ట్లాడుతూ.. ప్రతి మహిళ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకో వాలని తెలిపారు. ఆమె గొప్ప సంఘసంస్కర్త, మహిళా లోకానికి మొ ట్టమొదటి మహిళా గా ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గైని రాజలింగం , బండల రాజయ్య, శంకర్ గౌడ్ ,సాయిలు, రాజు, బాలయ్య, శంకర్ ,సిద్ధ రాములు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

* మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు

తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి) తాడ్వాయి మండలం దెమే కాలన్ గ్రామంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, గ్రామ అధ్యక్షుడు పుట్ట రమేష్, యూత్ అధ్యక్షుడు చందు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంబీర్ చంద్రకళ ,రాపోల్ సవిత, గడ్డ బాలరాజు, చుక్క సాయ గౌడ్ ,బాణాల ప్రకాష్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ అనిల్, శ్రీను, హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి): గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సి.ఏం.ఆర్. సరఫరా వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం భవానీపేట్ గ్రామంలోని గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఏం.ఆర్. సరఫరా త్వరితగతిన చేయాలని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, సరఫరా చేయాల్సిన బియ్యం వివరాలను పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లును శుభ్రంగా ఉంచాలని మిల్లు యజమానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ ఇచ్చిన నిధుల్లో 25% తెచ్చినా

కాంగ్రెస్ నాయకులకు బహిరంగంగా సన్మానం చేస్తా

* కాంగ్రెస్ నాయకుల అవాస్తవ ప్రచారానికి దీటైన రీతిలో స్పందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయ్ పులే 194వ జయంతి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతు.. ఇందూర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా, నగరంలో ఆగిపోయిన పనులను ప్రారంభించే దిశగా, పెండింగ్ లో ఉన్న నిధుల మంజూరుకై నిరంతరం ప్రభుత్వంతో మాట్లాడుతు సంబంధిత మంత్రులకు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని అలాగే నియోజకవర్గం అభివృద్ధి పై ఎప్పటికప్పుడు ఇక్కడ జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి డివిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలియజేసారు. నియోజకవర్గానికి రావలిసిన టి యు ఎఫ్ ఐ డి సి ఫండ్ 60 కోట్లు గత ప్రభుత్వం హయాంలో డివిజన్ కి కోటి రూపాయల చొప్పున మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలిపేసి అభివృద్ధికి అడ్డుగా నిలిచింది వాస్తవం అని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న TUFIDC ఫండ్ 60 కోట్ల బకాయి విడుదల చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి గారికి, కలెక్టర్ గారికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతే మన జిల్లాకు రావలిసిన ఫండ్ హక్కుగా కొట్లాడి తేవడం జరిగిందని అన్నారు దానికి సంబందించిన జీఓ కాపీ, తను ప్రభుత్వానికి ఇచ్చిన లేఖను మీడియాకి చూపడం జరిగింది.దాన్ని కాంగ్రెస్ నాయకులు ఏదో కొత్తగా, కొత్త సంవత్సరంకి బహుమతి ఇచ్చినం అని మతి లేని మాటలు మాట్లాడటం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కు అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చి 50వేల ఉద్యోగాలు ఇచ్చినం అని నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అసలు కాగ్రెస్ ఏడాది లో ఇస్తానన్న 2లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం చేత కాదు కాని ఎవరికో పుట్టిన బిడ్డ మాదే అని ఎత్తుకొని ముద్దాడటం బాగా వచ్చుని ఏద్దేవా చేసారు.స్పెషల్ ఫండ్ పేరుతో వచ్చిన 10 కోట్లు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి చేతుల పెడితే దానికి లెక్క లేదు పత్రం లేదు ఎక్కడ అభివృద్ధి పనులకు వాటిని ఖర్చు చేసారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ నాయకులు చేసే కమిషన్ల దోపిడీకి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదని పెండింగ్ లో ఉన్నకాంట్రాక్టర్ల బిల్లులు మంజూరుకి కమిషన్లు కసరత్తులు చేస్తున్నారని అన్నారు.కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ, రాష్ట్ర అభివృద్ధి పైన లేకపోవడం నిజంగా సిగ్గుచేటని పేర్కొన్నారు. ఇందుర్ జిల్లాలో పేరుకే కాంగ్రెస్ నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నారు కాని జిల్లా అభివృద్ధికి తెచ్చిన నిధులు సూన్యం అని అన్నారు పీసీసీ అధ్యక్షులు ఒకాయన, కామారెడ్డి లో చెల్లని రూపాయి ఇక్కడ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ సలహాదారుడు ఒకాయన, ఇందరు ఉన్న ఇందూర్ ను పట్టించుకునే సోయి లేదని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి రావడానికి తను సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి నియోజకవర్గానికి పోయిన నిధుల్లో కనీసం 25% తెచ్చే దమ్ము మీకు ఉందా అని సవాల్ చేసారు.కాంగ్రెస్ నాయకులు నిజంగా అలా నిధులు తెస్తే తను స్వయంగా కాంగ్రెస్ పెద్దలను బహిరంగ సభ పెట్టి సన్మానం చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 3 : ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన సాలూర ఎం.ఈ.ఓ మంజూష, వేల్పూర్ ఎం.ఈ.ఓ రేణుక, సుద్ద పల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల పీ.డీ సంధ్యా రాణి, నాగారం ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన హలీ మా బేగం, బాల్కొండలోని జ్యోతి బాపూలే బాలికల పాఠ శాల ఉపాధ్యాయిని ఎల్.ఉమాదేవి, జూనియర్ లెక్చరర్ నూరున్నీసా బేగం, జాతీయ గ్రహీత విజయ లక్ష్మి, రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఏ.స్వరూపలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షే మ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ మధు, డీఎం హెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రమ్మ పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్: సబ్బని లత

ప్రజాజ్యోతి,నిజామాబాద్ప్రతినిధి: భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన చదువుల తల్లి సావిత్రమ్మ పూలే బాలికల విద్య కోసం, మహిళల హక్కుల కోసం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వితంతు పునర్వివాహం కోసం తన చివరి శ్వాస వరకు ఉద్యమించిన మహా యోధురాలు చదువుల తల్లి సావిత్రమ్మ పూలే అని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత కొనియాడారు.ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే అంబేడ్కర్ నగర్ నగర్ లో సావిత్రమ్మ పూలే 94వ జయంతి సందర్భంగా సబ్బని లత మాట్లాడుతూ తన జీవిత భాగస్వామి భారతదేశ సామాజిక విప్లవ నిర్మాత మహాత్మా జోతిబా పూలేతో కలిసి ఇరువురి అమూల్యమైన వ్యక్తిగత జీవితాన్ని బిసి, ఎస్సీ ,ఎస్టీ, మత మైనారిటీలు, అగ్రకులపేదలైన బహూజన శ్రామిక వర్గ ప్రజల హక్కుల సాధన కోసం అంకితం చేశారని వెల్లడించారు.సమాజ మనుగడ మహిళా విద్యతోనే ముడిపడి ఉంటుందని ఈరోజు మహిళలు విద్యావంతులుగా సమాజంలో గౌరవమర్యాదలు పొందుతున్నారంటే మహారాష్ట్రలోని పునేలో మొట్ట మొదటి సారిగా బాలికల కోసం ప్రత్యేక హాస్టల్స్ ను ఏర్పాటు చేసి విద్య అభివృద్ధి కోసం ఆ మహనీయురాలు సావిత్రమ్మ పూలే చేసిన కృషియే కారణమని చెప్పారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మధు,బిఎల్ టీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన లెఫ్ట్ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ శ్రీమాన్, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం నిజామాబాద్ నగర కమిటి నాయకులు పద్మిని వాగ్మారే, బహుజన లెఫ్ట్ పార్టీ నగర కమిటి నాయకులు ఎ.చంద్ర గౌడ్, బోగ శ్రీనివాస్ రాధా బాయి, రేణుకా ఇంకా పూలే అంబేడ్కర్ నగర్ కాలనికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పులే జయంతి వేడుకలు

*జాతీయ బిసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్

తాడ్వాయి జనవరి 3 (ప్రజా జ్యోతి) భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త ,ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం తాడ్వాయి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సావిత్రిబాయి పూలే చరిత్రను విద్యార్థులకు తెలుపుతూ ,స్ఫూర్తిదాయకంగా సమాజంలో అభ్యున్నత దిశగా మహిళా శక్తి ఎదగాలని సూచించడం జరిగింది. సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాలను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, బీసీ ఉద్యమాల సూర్యుడు ఆర్ కృష్ణయ్య అనుచరుడు రాజీవ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు శ్రీకాంత్,బీసీ అనిల్ శంకర్ యువజన నాయకులు, మాజీ సర్పంచ్ సంజీవులు,వీడిసి మేకల రాజు, మాజీ ఎంపిటిసి జలంధర్ రెడ్డి ,సుధాకర్ రావు,మండల ప్రజా ప్రతినిధులు, తాడ్వాయి మండల ఎస్సై వెంకటేశ్వర్లు, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అదనపు 33 కేవీ విద్యుత్ లైను ప్రారంభం

రామారెడ్డి జనవరి 3 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంలో గల పోసానిపేట్ 33/11కేవీ సబ్ స్టేషన్ కు అదనపు 33 కేవీ విద్యుత్ లైన్ 4.35 కేఎం రామారెడ్డి 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి ప్రారంభించుకోవడం జరిగింది. ఈ అదనపు విద్యుత్ లైన్ వల్ల పోసానిపేట్ మరియు మర్కల్ సబ్ స్టేషన్ లకు కామారెడ్డి నుంచి ఉన్న పోసానిపేట్ 33కేవీ లైనుకు ఏదైనా అంతరాయం ఎర్పడి నప్పుడు రామారెడ్డి సబ్ స్టేషన్ నుండి పోసానిపేట సబ్స్టేషన్ కు సరఫరా చేయవచ్చు .ఈ యొక్క లైను రామారెడ్డి, పోసానిపేట్ 33/11కేవీ సబ్ స్టేషన్ లనే కాకుండా రెడ్డి పేట్ 132/33 కేవీ, కామారెడ్డి 132/33 కేవీ సబ్ స్టేషన్ లకు ఉపయోగపడుతుంది. ఈ అదనపు విద్యుత్తు లైను పోసానిపేట్ సబ్ స్టేషన్ పరిధిలో గల రైతుల ఎన్నో సంవత్సరాల తీరని కల నెరవేరి నందుకు అలాగే లైన్ వేసేటప్పుడు ఎన్నో అడ్డంకులను అధిగమించి పూర్తి చేసినందుకు విద్యుత్ శాఖ అధికారులకు,రామారెడ్డి మండల ఏఈ కి రైతులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ అదనపు 33 కేవీ విద్యుత్ లైన్ వల్ల పోసానిపేట సబ్ స్టేషన్ పరిధిలో గల పోసానిపేట, గిద్ద, రంగంపేట, గోకుల్ తాండ గ్రామాలకు అలాగే మర్కల్ సబ్ స్టేషన్ పరిధి లోగల మర్కల్, తిరుమన్ పల్లి, ఉప్పల్వాయి, మోషన్ పూర్ గ్రామాలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించడం వీలవుతుందని రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రావణ్ కుమార్, డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ్ చక్రవర్తి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నరేష్ కుమార్, ఏఈ లక్ష్మీనరసింహ,విద్యుత్ శాఖ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

* రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి బ్యూరో జనవరి 3 (ప్రజాజ్యోతి): తెలంగాణ విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా 25వ రోజు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సేవలు మరువలేనివని గత కొన్ని రోజుల నుంచి చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా ఉపాధ్యాయుల ఐక్యవేదిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం మొండి వైఖరి మానాలని విద్యా బోధన బంద్ అయిన ఎమ్మార్సీలకు తాళాలు పడిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.టి టి ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు లింగం, యస్ సి, యస్ టీ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శిలు ప్రవీణ్,సంగయ్య,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎంసీ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు అంబిర్ మనోహర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజ్యం, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కుశాల్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, క్యాతం సిద్ధిరాములు, ప్రాథమిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు పందిరి రాజేష్, యు ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీహరి, సత్యం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య, సంతోష్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయ సంఘాల జాక్టో కామారెడ్డి శాఖ సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ వారి డిమాండ్ ను ప్రభుత్వము పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా శిబిరం వేదికగా డిమాండ్ చేశారు. జిల్లా సంఘం అధ్యక్షులు సత్యనారాయణ నాయకులు సంపత్, వాసంతి, రాములు, సంతోష్ రెడ్డి,వనజ, కాళిదాస్, వీణ,మాధవి,శైలజ, సంధ్య,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ సావిత్రిబాయి బాటలో నడవాలి

తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను సామాజిక సంస్కర్త భారత దేశపు తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది .ఈ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ కృష్ణాజి వాడి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి గారు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ..ఆ రోజుల్లోనే సావిత్రిబాయి పూలే సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి భర్త యొక్క ప్రోత్సాహంతో సత్యశోధక పాఠశాలను నెలకొల్పి బాలికల విద్య కోసం ఎనలేని సేవ చేసిన సంఘసంస్కర్త అభ్యుదయవది అని పేర్కొనడం జరిగింది. విద్యార్థిని ,విద్యార్థులు కూడా సావిత్రి గారి జీవిత విశేషాలను తెలుసుకొని ఆమె బాటలో సంఘానికి సమాజానికి తోడ్పడాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం మరువలేనిదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు నివేదిత శ్వేత వాణిశ్రీ సుజాత శారద,ఉపాధ్యాయ బృందం గిరి రమేష్ గంగాధర్ శ్రీహరి బాబురావు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

* సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో సంగారెడ్డి జిల్లా స్వేరోస్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్

జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్) రంజోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సంగారెడ్డి జిల్లా సర్వోస్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అప్రోజు మేడం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సతార జిల్లాలో అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారు వీరి పూర్వీకులు తెలంగాణ ప్రాంత బోధన నుంచి వెళ్లిన వారు ఆమె తన తొమ్మిదవ ఏటనే 12 ఏళ్ల జ్యోతిరావు పూలేని 1840 లో వివాహం అడిగారు నిరక్షరాశులుగా ఉన్న ఆమెకు మొదటి గురువు భర్త జ్యోతిరావు పూలే శ్రీవిద్య సమృద్ధి ఉన్న నీతిలేని మనువాద పురుషులు పుస్తకాన్ని వేధించడం కోసం భర్తతో కలిసి అవిశ్రాంతకు ఉద్యమ ప్రయాణం చేసిన మహనీయు మహిళ మాతృమూర్తి విద్యా ప్రధాన దాత సావిత్రి బాయి పూలే అన్నగారిన మహిళల విద్యకై కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమ కారిని స్త్రీల విముక్తికై మహార్షులు శ్రమించి నాయకునికి కులమతా లకు అతీతంగా స్త్రీ పురుషుడు సమానత్వ కంగా విద్యావంతురాలు కావాలని పాఠశాలలను నిర్మించి వేలాదిమందిని విద్యావంతులు చేసిన మానవి అనేకమైన అవరోధాలను దాడులకు అటంకాలకు ఎదుర్కొంటూ ముందడుగు వేసిన సృజనా శ్రీలి విద్య ప్రపంచమే తన ఇష్టాలుగా భావించి అనాథ లకు అమ్మగా నిలిచిన ఆదరించిన మాతృ మూర్తి తొలి మహిళా సంస్కరణ తొలి మహిళ ఉపాధ్యాయులు అమాయక సమాజాన్ని అక్షర సమాజంగా మార్చేందుకు తన విశ్వాస వరకు కృషి చేసిన చైతన్య మూర్తి విద్యాసిరి అక్షరాసులలో ఆయుధాలుగా మంచి స్త్రీలను అణిచివేసిన మనువాద భావజాలపై ఎడ్యుకేషన్ చిమ్మిల సామసే కోట్లాదిమంది మహిళలను హృదయాలలో కొముది కాంతిగా కృషిచేసిన స్థానాన్ని ఏర్పరచుకున్న అక్షర జనని సావిత్రిబాయి పూలే కు హృదయ పూర్వక అక్షర నీ నీరాజ నాలు మరియు పిల్లలు బాగా చదువుకొని విద్యావంతులు కావాలని స్కూల్ ఉపాధ్యాయురాలు తెలియజేశారు. సేరో జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతి ఒక్కరికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్కరికి మేం సాయం చేయడం సిద్ధంగా ఉన్నాము అని తెలియ జేశారు. పాఠశాల కళాశాల యొక్క బృందానికి సావిత్రిబాయి పూలే సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ స్కూల్ అండ్ కళాశాల బృందం పాల్గొన్నారు.

శాంతి భద్రతలే పోలీసుల లక్ష్యం

* జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

జహీరాబాద్,జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం ప్రజల భద్రత కోసమే జిల్లా ఎస్పీ చెన్నూరి రమేష్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని చిలేపల్లి తండాలో జహీరాబాద్ డివిజన్ పరిధిలోని 100 మంది పోలీస్ సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీ నిర్వహించారు. సుమారు 50 ద్విచక్ర వాహనా లను తనిఖీ నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రత పరిరక్షణ కోసమే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గతంలో గంజాయి కేసులు దొరకడం ద్వారా జిల్లాలో ఎక్కడైనా కేసులు నమోదైతే చిలెపల్లి తండా పేరు చెబుతున్నా రన్నారు. గంజాయి సాగు చేయడం, రవాణా చేయడం నిల్వ ఉంచడం కానీ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులతోపాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, పథకాలు నిలిచి పోతాయన్నారు. గంజాయి సాగు చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, స్థానిక ఎస్సై నరేష్, వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైలు రాజేందర్ రెడ్డి, నారాయణ, రాజశేఖర్, ప్రసాద్ రావు, ఏఎస్ఐలు గంగయ్య, మల్లేశం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ రెవెన్యూ ఆఫీస్ జిల్లాలోనే ఆదర్శం

* దాతల సహకారంతో మొక్కల కోసం నీటి ట్యాంక్ ఏర్పాట్లు

జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లాలో ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయం జిల్లాలో ఎక్కడ లేని విధంగా కార్పొరేట్ స్థాయి కార్యాలయంగా రూపుదిద్దుకుంది. గతంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి సబ్ రిజిస్ట్రార్ గా ఏర్పడినప్పుడు ప్రభుత్వం ప్రతి సబ్ రిజిస్టర్ కు కొన్ని నిధులు మంజూరు. చేసి కంప్యూటర్లను, వైరింగ్ తదితర పనులు చేయించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కార్యాలయానికి వచ్చే ప్రజల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత తహసీల్దార్ తిరు మలరావు దాతల సహకారంతో మెరుగైన సౌకర్యాలను కల్పించారు. పనుల నిమిత్తం వచ్చే విద్యార్థు లకు, రైతులకు, భూములు క్రయవిక్రయదారు. లకు ఇబ్బందులు తొలగిపోయాయి. పనులు నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పనులు చక చక జరిగిపోతు న్నాయి.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచనల మేరకు ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్త కుండా పనులు సాఫీగా సాగిపోతున్నాయి.

దాతల సహకారంతో ఏర్పాట్లు

దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో కొత్తగా మూడు కంప్యూటర్లు, 4 కొత్త ప్రింటర్లు, కంప్యూటర్లు టేబుళ్లు, 6వీల్ చైర్స్, 45 ఇంచుల పెద్ద స్క్రీన్ టీవీ, తాగునీటి ఫిల్టర్ వాటర్ ట్యాంక్. కార్యాలయం ముందు నాటిన మొక్కలకోసం డ్రిప్పు ఏర్పాటు చేశారు. నీటి సరఫరా కోసం 2 వేల లీటర్ల ట్యాంక్ ను భవనంపై అమర్చారు. కార్యాలయం లోపల బయట పూర్తిస్థాయి రంగులు వేశారు. అన్ని గదులలో గ్రీన్ పర్పారు. కార్యాలయం ముందు, వెనుక, కొబ్బరి మామిడి మొక్కలను నాటారు. వాటి రక్షణ కోసం కంచి ఉండకుండా కుర్చీలను ఏర్పాటు చేశారు.

ప్రజలు ఇబ్బందులు పడొద్దు

తహసీల్దార్ తిరుమలరావు, ఝరాసంగం

తహసీల్దార్ కార్యాలయం వచ్చే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, దాతల సహకారంతో పలు మౌలిక వసతులను కల్పించాం. వసతుల కల్పనకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల విముక్తి కోసం కృషిచేసిన సావిత్రిబాయి పూలే



* సావిత్రిబాయి పూలే బాటలో పయాణిద్దాం
* రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు

రాయపోల్ జనవరి 3 ప్రజా జ్యోతి భారతదేశంలోనే మొట్ట మొదటి మహిళఉపాధ్యాయురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3 న మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ కాలంలో భారతదేశంలో మహిళలను వంటింటికి మాత్రమే పరిమితం చేశారు.సావిత్రిబాయి పూలే కృషి వలన ప్రస్తుతం మహిళలు అంతరిక్షంలోకి కూడా వెళ్లగలుగుతున్నారు.మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో సమానంగా రాణించగలుగుతారు. మహిళలకు చదువు నిరాకరించిన రోజులలో అగ్ర కులాల నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో తన భర్త జ్యోతిరావ్ పూలే సహకారంతో విద్య నేర్చుకొని ఉపాధ్యాయురాలిగా శిక్షణ పొంది 1848 సంవత్సరంలో దేశ చరిత్రలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా పూణేలో మొదటి ఉచిత పాఠశాల స్థాపించి మహిళలను విద్యావంతులుగా చేశారు.ఆ రోజుల్లో శూద్రుల విద్యకొరకు హంటర్ కమిషన్ కి మొదటి విజ్ఞాపన పత్రం ఇచ్చి మనకి విద్య అందేలా పోరాటం చేసిన పుణ్య దంపతులే మహాత్మా జ్యోతీరావు పూలే, సావిత్రిభాయి పూలే. ప్రజలంతా నిజమైన చరిత్ర తెలుసుకుని నిత్యం చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.విద్యాభివృద్ధికి, మహిళ అభ్యున్నతికి, సమాజ చైతన్యానికి ఏమాత్రం కృషి చేయని వ్యక్తుల పేరు మీద ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం బడుగు బలహీన వర్గాల పట్ల మనువాద ఆధిపత్య కులాల కుట్ర అన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని అనాథలు, నిరుపేదలు,ప్లేగు వ్యాధిగ్రస్తులు, మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉత్తమ గురువు సావిత్రిబాయి పూలే అన్నారు. జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జర్నలిస్ట్ కనక స్వామి, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు కిరణ్,నవీన్, ప్రశాంత్, భాను ప్రసాద్, మహేష్,కనకయ్య,నిఖిల్, బన్నీ,స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావుకు శుభాకాంక్షలు

తెలిపిన మాజీ జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్

రాయపోల్ జనవరి 3 ప్రజా జ్యోతి మాజీ మంత్రి హరీష్ రావుకు దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఆయన నివాసంలో కలుసుకొని నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో గ్రామాలు అభివృద్ధి సాధించాయని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని వారు పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే జననం మహిళలోకానికి గొప్ప వరం

* మండల విద్యాధికారి సుజాత

టేక్మాల్ (ప్రజాజ్యోతిప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ,మండల విద్యాధికారి సుజాత మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త కవి రచయిత్రి మహిళా సమాజం కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి మాతృమూర్తి సావిత్రిబాయి పూలే చిన్నతనం నుండి ఎన్నో అవమానాలు తలవంపులు ఎదుర్కొనీ మహిళలు మగవారితో సమానంగా చదువు నేర్చుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగారు ఈరోజు మహిళలందరం విద్యా,వైద్యం రాజకీయ రంగంలో ఉన్నామంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు.విద్యార్థులు ఆటలు ,నాటకాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం సావిత్రి బాయి పూలే పుట్టినరోజు సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువ పూల దండతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోటంగారి యాదమ్మ, ఇంచార్జ్ హెచ్ఎం స్వప్న, గ్రామ పెద్దలు అంజయ్య ,రవి శంకర్, ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, దశరథ్,లత, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు డిక్లరేషన్ ఎందుకు

* మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్

జహీరాబాద్,జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పత్తి పంటకు చెరుకు పంటకు పసుపు పంటకు ఒకేసారి ఇస్తామనడం సిగ్గు సెటని వారు ప్రతీపక్షంలో ఉన్నపుడు మూడు సార్ల రైతుబంధు ఇవ్వాలని గొప్పలు చెప్పి ఇప్పుడు ఉన్నదానికే ఎగనామం పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వీరు మార్పు మార్పు అని పేర్లు బోర్డులు తప్ప సంవత్సర కాలం నుండి ఒరేగ బెట్టింది ఏమి లేదని దుయ్యాబట్టారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలని ప్రశ్నించారు. గతంలో ఎటువంటి నిబంధనలు విధించకుండా బేషరతుగా రైతులందరికీ ఇచ్చారు. ఇప్పుడు కుడా అలానే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్. లేని పక్షంలో త్వరలోనే రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

* గ్రంథాలయం, రెవెన్యూ ఆఫీస్ సందర్శనం అవగాహన కల్పించిన తహసీల్దార్

జహీరాబాద్,జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)ఝరాసంగం :విద్యార్థులకు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని ఝరాసంగం తహసీల్దార్ తిరుమలరావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రంథాలయం, తహసీల్దార్ కార్యాలయం క్షేత్ర స్థాయి పరిశీ లించారు. ముందుగా గ్రంథాలయంలో పుస్తక పఠనం, వివిధ పుస్తకాల గురించి గ్రంథాలయ అధికారి శ్రీనివాస్ విద్యా ర్థులకు సూచనలు చేశారు. ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించ వచ్చని వివిధ రకాల పుస్తకాలు ఇంటికి తీసుకెళ్లి చదువుకో చని వివరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సందర్శించిన విద్యార్థులకు రైతుల పట్టాదార్ పాస్ పుస్తకం, కంప్యూటర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల వెంట ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు సంగీత, ప్రకాష్, పీడీ రాజశేఖర్ ఉన్నారు.

పెండింగ్ జీతాలు ఇవ్వాలనీ డిమాండ్

* సిఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి చేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్) పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని ఆర్డిఓ ఆఫీస్ ముట్టడించిన గ్రామపంచాయతీ కార్మికులు వేతనాలు చెల్లించకుంటే సమ్మె చేస్తూ సిఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిల గ్రామాలలో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం సిఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్ట డించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని రెండు నుంచి ఐదు నెలల వరకు జీతాలు రాకుంటే కార్మికులు బతికేది ఎట్లాగో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేసి వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అరకొరగా విడుదలవుతున్న నిధులను కూడా పంచాయితీ అధికారులు ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు తప్ప వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే వేతనాలు చెల్లించక పోతే సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తయ్య, నాల్కల్ మొగుడం పల్లి, జహీరాబాద్ ఝరాసంఘం రాయకోడ్ మండలాల నాయకులు కిష్టయ్య రాజు రాబర్ట్ రాములు కమలమ్మ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మండల కేంద్రాలల్లో సావిత్రి భాయి, జ్యోతి భా పూలేల విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి!

* జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్
* ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

చిన్నకోడూర్, జనవరి 3(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ఘనంగాసావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర భారతదేశానికే ఆదర్శమని సావిత్రిబాయి పూలే జయంతి అన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి. మహిళ హక్కుల కోసం కుల వివక్ష విముక్తి కోసం సావిత్రిబాయి పూలే అనేక పోరాటాలు చేశారని. అదేవిధంగా మహిళా అభ్యున్నతి కోసం తన భర్త జ్యోతిబాపూలే వద్ద చదువు నేర్చుకుని మహిళా పాఠశాల నెలకొల్పి మహిళలోకానికి అక్షరాలు నేర్పి భారత దేశంలో మహిళలను అగ్రగామిగా నిలిపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. అగ్రకుల వ్యవస్థ సావిత్రిబాయి పైన కుట్రబోని మహిళలకు చదువు చెప్పకుండా చేయాలని ఆమెను అవమానిస్తూ. దుర్భాషలాడుతూ పేడ నీళ్లు సైతం పైన పోసిన మొక్కవోని దీక్షతో స్త్రీ జాతి విముక్తి తన ధ్యేయమని సంకల్పించి ముందు నడిచి పోరాటం చేసి అక్షరాలను తీర్చిదిద్దిన వీర వనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ ముదిరాజ్ మ హాసభ మండల అధ్యక్షులు మేడికాయల వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్ ,గాలిపల్లి లక్ష్మణ్ కొండం రవీందర్ రెడ్డి, వేలేటి వెంకటరెడ్డి , మేడికాయల వెంకటేశం, గాలిపల్లి లక్ష్మణ్, కొండం రవీందర్ రెడ్డి, ఏలేటి వెంకటరెడ్డి, పడిగే లింగం, తిరుపతి రెడ్డి, వాసు, డీలర్ రాజు, కొరవేణి అంజయ్య, బెజ్జంకి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన తాజా మాజీ సర్పంచ్

రాయపోల్ జనవరి3 ప్రజా జ్యోతి: దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం సావిత్రీబాయి పులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మలేశంపల్లి ప్రాథమిక పాఠశాలలో తాజా మాజీ సర్పంచ్ దారా సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులకు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులుగా సావిత్రీబాయి పులే అన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శితో పాటు పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ హక్కుల కోసం నిరంతరం పొరాడిన దిశాలి సావిత్రిబాయి పూలే

రాయపోల్ జనవరి 3 ప్రజాజ్యోతి: సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని (జనవరి 3వ తేదీ) మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసినందుకు సావిత్రబాయి పూలే 194వ జయంతి ని గజ్వేల్ అంబేడ్కర్ భవన్ లో శుక్రవారం నాడుడిబిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధానకార్యదర్శి బ్యాగరి వేణు లు ఘనంగా నిర్వహించి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం ప్రకటించారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉండలన్నారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసి సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అ ర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేయాలన్నారు.మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళా టీచర్లు సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా ఘనంగా జరుపుకోవాలన్నారు. ఏలాంటి చరిత్రలేని ఉహజనిత మైన తల్లుల విగ్రహాలకు బదులు తమ విలువైన జీవితాన్ని సమాజం కొసం త్యాగం చేసిన మెట్టమెదటి చదులుతల్లి సావిత్రిబాయి పూలే విగ్రహాలు గ్రామ,గ్రామాన నెలకొల్పి బావితరాలకు సావిత్రిబాయి పూలే చరిత్రను తెలిసేవిధంగా చేయాలన్నారు.దేశంలో సామాజిక వివక్ష, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత.విద్య ద్వారానే బహుజనులకు విముక్తి లభిస్తుందని నమ్మి పేద విద్యార్థులు,బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప దీశాలి.మహిళల హక్కులు కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ సదస్సులో మండల కమిటిని ఎన్నుకొవటం జరిగింది.అధ్యక్షులు దారా ఊశి చంద్రం ఉపాధ్యక్షులు నూనె వెంకటేశ్ కార్యదర్శిగా లక్కాల్లా రాజు ప్రధాన కార్యదర్శిగా నూనె జ్యోతి,కొశాధికారిగా దాసరి రాజలింగం,సబ్యలుగా లక్ష్మణ్, యాదమ్మ, కమల మ్మ, నర్సింలు, కిష్టయ్య, సాయిలు, రాజు, లచ్చయ్య, లక్ష్మి, బుజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కొడంగల్ జనవరి 3 ప్రజా జ్యోతి న్యూస్ :
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఉమెన్ ఎంపవర్మెంట్

సెల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శక్తి సాధికారత శ్రీ ఔన్నత్యం గురించి సంఘ సంస్కరణ ఉద్యమాల గురించి స్త్రీల బాల్య వివాహాలు మొదలైన అంశాల గురించి వివరిస్తూ విద్యార్థులకు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ హరిప్రియ , ఐక్యు ఏసీ రాంబాబు , తెలుగు డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ మోహన్ , మరియు కళాశాల అధ్యాపక , అధ్యాప కేతర బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా చదువుల తల్లి సావిత్రి బాయి ఫూలే జయంతి

– మాతృభూమి అభివృధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యా నాయక్

పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):
పరిగి నియోజకవర్గంలో చదువుల తల్లి సావిత్రి బాయి ఫూలే జయంతి ని ఘనంగా

నిర్వహించారు. దేశంలో ఉన్న మహిళలకు, బహుజనులకు చదువు లేకుండా చేసిన రోజుల్లో విద్యా తో వెలుగు నింపింది సావిత్రి బాయి ఫూలే అని మాతృభూమి అభివృధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు. బడుగుబలహీన వర్గాలకు కులామతాలకు అతీతంగా సమాన విద్య ఉండాలని ఆనాడే విద్యాని అందించిన క్రాంతి జ్యోతి సావిత్రి బాయి ఫూలే అని, ఫూలే దంపతులు మహనీయుల ఆశలయాలను సాధించేవిదంగా యూవత ముందు ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం చాలా సంతోష కరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చేర్క సత్తయ్య, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్, రాజన్న, సాలెటి వెంకట్, శంకర్, రవీందర్ నాయక్, పెద్ది రాజు, ఇలియాస్, బాబ్యానాయక్, రమేష్ ముదిరాజ్, చామంతి బాయి, బాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ స్కూల్ అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన తహశీల్దార్ వెంకటేష్

బషీరాబాద్ జనవరి 03 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలంలో అల్లాపూర్ బి ప్రైమరీ స్కూల్ మంతన్ గౌడ్ అంగన్వాడి సెంటర్ శుక్రవారం రోజు తాహశీల్దార్ వెంకటేష్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన బియ్యాన్ని శుభ్రంగా కడిగి వండి పెట్టాలని సూచించారు. అంగన్వాడి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పల్లె దొంగలను పట్టుకుంటాం

-4 ఇండ్లలో చోరీకి యత్నం
-ఓ ఇంట్లో తులంన్నర బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు
-దొంగతనానికి గురైన ఇండ్లను పరిశీలించిన తాండూర్ డిఎస్పి, రూరల్ సిఐ

తాండూర్ జనవరి 3 ప్రజా జ్యోతి :-
తాండూరు మండలం కోణాపూర్ గ్రామంలోని నాలుగు ఇండ్లలో దొంగతనాలు జరిగినట్లు వచ్చిన సమాచారం మేరకు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్ శుక్రవారం రోజు ఆ ఇండ్లను పరిశీలించారు. గురువారం రాత్రి గ్రామానికి చెందిన బంటు నర్సింలు

ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు రావడంతో కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టగా మరో మూడు ఇండ్లలో కూడా దొంగతనం జరిగినట్లు విచారణలో తేలిందని ఎస్సై వివరించారు. రాత్రి వేళలో చోరికి వచ్చిన ఓ అనుమానితుడు ఇండ్ల పక్కన వేసిన సీసీ రోడ్డుపై నుంచి నడుచుకుంటు వెళ్లినట్లు కాలి ముద్రలు ఉండటంతో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులవేనా అనే దానిపై ఆరా తీస్తున్నట్టు చెప్పారు . ఈ సందర్భంగా తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి,సిఐ నాగేష్ మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడి పల్లెటూరి దొంగలను త్వరలోనే పట్టుకుని కటకటాలోకి పంపిస్తామని హెచ్చరించారు. పల్లెటూరి ప్రాంతాలలో దొంగతనాలు తక్కువ స్థాయిలో జరుగుతాయని పేర్కొన్నారు. తెలిసిన వ్యక్తులకే ఇక్కడి ప్రాంతాలపై అవగాహన ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

వసతి గృహాల్లో మరమ్మత్తు పనులు వేగవంతంగా చేయించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్ జనవరి 03 ప్రజా జ్యోతి న్యూస్ ::
శుక్రవారం కొడంగల్ మండలంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలుర

వసతి గృహాలను, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రి మరియు బియ్యం ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి త్రాగు నీరును ఇవ్వాలని సూచించారు. వసతి గృహాలకు కూడా హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్స్ ను సరఫరా చేయాలని ఎంఈఓ కు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలలో మరమ్మత్తు పనులు చేయించేందుకు కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతిగృహం పరిసరాలలో నిలిచిపోయిన మురుగు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా వసతి గృహాలకు నాణ్యమైన కలర్ తో కూడిన పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఏఇ రాకేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భీమరాజ్, వసతి గృహాల సంక్షేమ అధికారులు వరలక్ష్మి, నారాయణ, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్ మండలంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బషీరాబాద్ జనవరి 3 ప్రజా జ్యోతి
భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయులు సంఘసంస్కర్త శాంతి క్రాంతి

తల్లి సావిత్రిబాయి పూలే గారి జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన పట్ల ఉపాధ్యాయులు రాజకీయనాయ లు యువకులు హర్షం వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండలంలో మైల్వార్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు బిచ్చిరెడ్డి, నగేష్, నరహరి, గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం చేయడం జరిగింది. బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శేషగిరి టీచర్ ఆధ్వర్యంలో మహిళా టీచర్లకు సాజిద మేడం, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ శ్రామణి టీచర్ ను పలువురు మహిళల ఉపాధ్యాయులకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించడం జరిగింది. కాశీంపూర్ మల్కన్ గిరి పాఠశాలలో మహిళా టీచర్లకు బాలకృష్ణ గ్రామ యువకుల ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో సన్మానించారు. కొర్విచెడ్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు శేషగిరి, నరసింహారెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ప్రకటన చేయడంతో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

భారతదేశంలో మహిళా విద్యుకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలకు చదువుకునేందుకు సావిత్రిబాయి పూలే పాఠశాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజం స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను కుల నిర్మాణం రూపుమాపుటకు ఎంతో శ్రమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కాడెద్దు మృతి

–కౌలు రైతుకు లక్ష పదివేల రూపాయలు నష్టం

–ప్రభుత్వం ఆదుకుని ఆర్థిక సాయం చేయాలని పలువురు రైతుల డిమాండ్

తాండూర్ జనవరి 3 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం బిజ్వార్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మేతకు వెళ్లిన ఓ ఎద్దు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది.

వివరిలోకి వెళితే బిజ్వార్ గ్రామానికి చెందిన బ్యాగరీ గోపాల్, తండ్రి వెంకటయ్య తో కలిసి అదే గ్రామానికి చెందిన జక్కేపల్లి వెంకటలక్ష్మి వెంకట్ రెడ్డి కి చెందిన 8 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలం%శ్రీశీ% పత్తి పంట సాగు చేశారు అదే క్రమంలో శుక్రవారం రోజు రెండు ఎడ్లను పంట సెల్లో మేత కోసం వదిలామని చెప్పారు. భూమికి రెండు మీటర్ల ఎత్తులో వ్రేలాడుతున్న విద్యుత్ తీగల కింది భాగంలో మేత మేస్తుండగా ఓయద్దు తోక జాడించడంతో పైన ఉన్న విద్యుత్ తీగల కు తగిలి షాక్ తో అక్కడికక్కడే మృతి చెందిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యవసాయం కోసం రెండు సంవత్సరాల క్రితం రెండు ఎడ్లను రూ లక్ష 10 వేల చొప్పున రెండు ఎడ్లను రెండు లక్షల 20వేల రూపాయలకు కొనుగోలు చేశామని చెప్పారు. పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానిక లైన్మెన్ తో పాటు విద్యాశాఖ అధికారులకు మొరపెట్టుకున్న కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే రూ 1,10 వేల విలువ చేసే ఎద్దు మృతి చెందిందని స్థానిక రైతులు సైతం విద్యుత్ శాఖ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కౌలుకు చేసుకున్న భూమిలో రైతుకు తీరని నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం స్పందించి రైతుకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

దేశం గర్వింపపడేలా మహిళలు చదువులో రాణించాలి

మోమిన్ పెట్ జనవరి 3 (ప్రజా జ్యోతి)
మహిళలకు చదువునందించిన మహా మహిళా సావిత్రిబాయి పూలే అని దేశం గర్వింపబడేలా మహిళలందరూ చదువులో రాణించాలని

ప్రధానోపాధ్యాయులు అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలంలోని కొత్త కోలుకుందే జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలమహిళ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్నారులు సావిత్రిబాయి పూలే ఉపన్యాసాలను ఇచ్చారు. మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ సావిత్రిబాయి సేవలను ఆయన జీవిత గాథను సమాజం కోసం మహిళల అభ్యున్నతి కోసం నిజ్ఞామార్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి పాటుపడ్డారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను నిర్మించాలనీ పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే అని ఆమె గుర్తు చేశారు. విద్యార్థులంతా ఆమె బాటలోనే నడవాలని సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. సావిత్రిబాయి పూలే అందించిన ఈ సదుపాయాలను స్త్రీలు చదువు కోసం ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజంలో స్త్రీలు గర్వంగా తలెత్తుకొని తిరగాలంటే ప్రతి మహిళ చదువును సంప్రదించి ఉన్నతమైన శిఖరాలను అవరోధించి ఉన్నతమైన స్థాయిలో ఉండే విధంగా ప్రతి మహిళ పట్టుదలతో చదువుకుని సమాజం పట్ల ఒక అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. చదువు జ్ఞానం నేర్చినప్పుడే మహిళ సమాజంలో గర్వింపబడుతుందని ఆమె విద్యార్థులకు తెలిపారు. అనంతరం కళాశాలలో ఏడవ తరగతి చదువుతున్న చిన్నారి సాహితి సావిత్రిబాయి పూలే వేషధారణతో అద్భుతంగా ఏకపాత్రాభినయం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల మహిళా ఉపాధ్యాయురాలు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- చేవెళ్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత
- చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):
మహిళలు విద్యార్థినిలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు

లర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం విశేషమైనదని అన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులకు కేటాయించారు. విద్యార్థులకు సందేశాత్మకమైన పుస్తకాలను ఉపాధ్యాయులు బహుకరించారు. ఈ సందర్భంగా కాంచనలత మాట్లాడుతూ... మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక సంస్కర్తగా,రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అని కొనియాడారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆశయాలను పునికి పుచ్చుకొని భావి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, సూర్యనారాయణ, కవిత ప్రణీత తులసి విజయలక్ష్మి, రవిబాబు గెస్ట్ ఫ్యాకల్టీ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

(ప్రజాజ్యోతి జనవరి03/తలకొండపల్లి)
తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన కాడమోని రాములమ్మ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అర్థిక సహాయం తన వంతుగా 3000 రూపాయల సహాయం వారి కుమారుడు కడమోని సత్తయ్యకు అందచేశారు.అదే విధంగా

తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి తరుపున 3000 రూపాయలు,శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,తరుపున 4000 రూపాయలు అందించారు, ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం,గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్, అంబటి లింగయ్య,అంబటి జంగయ్య, అంబటి రమేష్,కడమోని సత్తయ్య, అంబటి బిక్షపతి,అంబటి లక్ష్మయ్య, కడమోని బాలరాజ్,గుంటి గణేష్,అంబటి శ్రీను,కడమోని యాదయ్య,గుంటి రమేష్, కడమోని రవి,కడమోని యాదయ్య, కడమోని ఆంజనేయులు,గ్రామస్తులు తుమ్మల మల్లేష్,రాజమోని శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

– శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్

చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):
తెలంగాణ శాసన సభాధిపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని శుక్రవారం వాళ్ల నివాసాలలో చేవెళ్ల

నియోజకవర్గ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోకర్ అన్న గారి శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యోజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, మొయినాబాద్ నాయకులు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):
నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన అల్ ఇండియా

యాదవ మహాసభ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి గౌరవ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని తెలియపరిచారు. పాండవుల పక్షాన ధర్మం,న్యాయం ఉండటం వల్లనే శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని,యాదవులు కూడ శ్రీకృష్ణుని మార్గంలో పయనించి దేశం,సమాజం కోసం ధర్మం పక్షాన నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్,బొంతు శ్రీదేవి యాదవ్,ఐలేష్ యాదవ్,రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, అఖిల భారత యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

జగిత్యాల బ్యూరో జనవరి 03 ప్రజా జ్యోతి:
ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాల లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మహిళలు

సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ సమాజంలో విద్య ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయవలసినదిగా కోరారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసే గ్రామీణ బడుగు బలహీన వర్గాల బాలికల విద్యాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ రాజు, సురేందర్ ,సాయి మధుకర్ అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్ జనవరి 03 ప్రజా జ్యోతి:
జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా తో తలత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలు

జగిత్యాల బ్యూరో జనవరి 3 ప్రజా జ్యోతి:
సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా అధికారులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు మండల ఎంఈఓ లకు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు బి ఎస్ లత,ఏవో, హన్మంతు రావ్, ఎస్సీ వెల్ఫేర్ రాజు కుమార్, డిఇఓ, రాము, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వాహనల పార్కింగ్ కు అడ్డాగా మారిన ప్రభుత్వ కార్యాలయం

జగిత్యాల టౌన్,జనవరి 3, ప్రజా జ్యోతి:

జగిత్యాల పట్టణంలోని తసిల్ చౌరస్తా వద్దగల యం ఆర్ ఓ కార్యాలయంలో వివిధ పనుల నిమితం వెళ్లే ప్రయాణీకులు వారి సౌకార్యార్థం వాహనదారులు వారి యొక్క వాహనాలను పార్క్ చేసి వెళ్లి వారి పనులు ముగించుకొని వారి వాహనాలు తీసుకువెళ్లడం జరుగుతుంది.
అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోగలరు.

అయోడిన్ లోపాలపై అవగాహన పెంచుకోండి

మండల విద్యాధికారి భూమయ్య

జగిత్యాల, జనవరి 03 ప్రజా జ్యోతి:
మనం తీసుకొనే ఆహారంలో సమతుల్యత కోల్పోయి అయోడిన్ లోపం ఏర్పడుతుందని దీనిపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవాలని

జగిత్యాల మండల విద్యాధికారి భూమయ్య అన్నారు. ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఐటీసి సహకారంతో స్మార్ట్ ఆశీర్వాద్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం స్థానిక ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు అయోడిన్ లోపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్ ఈ వో భూమయ్య మాట్లాడుతూ మనం తీసుకొనే ఆహారంలో సరిపడా అయోడిన్ లేని ఉప్పు లభించక అనేక ఆరోగ్య సమస్య లు తలెత్తుతాయాన్నారు. అయోడిన్ లేని ఉప్పు తీసుకోవడం తో గొంతు సంబంధిత, బుద్ధి మాంద్యం, శారీరక ఎదుగుదల సమస్యలు వంటి ఎన్నో సమస్యలు ఎదురౌవుతాయని అన్నారు. ప్రతి విద్యార్థి అయోడిన్ లోపలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అవగాహనకై చిన్న తెరపై స్లయిడ్స్ ను ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమం లో ప్రోగ్రాం మేనేజర్ గుంటి రవికుమార్, రిసోర్స్ పర్సన్ వంశీ కృష్ణ, టీమ్ సభ్యులు రచన, సంధ్య, తిరుపతి, సంజన, అ పాఠశాల హెచ్ ఎమ్ చంద్రకళ, టీచర్లు బోయినిపెల్లి ఆనందరావు, సూర్య ప్రకాశ్, విద్యాదేవి, మల్లి ఖార్జున్, సంజీవయ్య, అరుణ, హరిత, సావిత్రి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సామాజిక విప్లవకారిణి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

చొప్పదండి,జనవరి3(ప్రజా జ్యోతి):
సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రేవల్లి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు సుమలత, రోజారాణి,ఎస్ పద్మ,వి పద్మ

లను హెచ్ఎం సిరిపురం ఆనందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే విధిరాత మారుతుందని నమ్మి 1948 జనవరి 1న బాలికల కోసం పూలే మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. విద్య నేర్పి వివేకవంతులుగా చేసి, చదువు చెప్పి చైతన్యవంతులను చేయాలని పాఠశాల ప్రారంభించారని అన్నారు. మహిళలను ఇంటికి,వంటకి పరిమితం చేసిన ఆనాటి అనాగరిక,అనైతిక, అసమంజ సామాజిక కట్టుబాట్లను ఛేదించి మహిళా విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. వితంతువులకు క్షురకులచే శిరోమండలం చేయడాన్ని నిలిపివేశారన్నారు. వితంతువు లకు పునర్వివాహాలు,కులాంతర వివాహాలు జరిపిందని,భర్త చితికి తానే స్వయంగా నిప్పంటించి సామాజిక సంస్కరణలకు ఆజ్యం పోసిందన్నారు. పూలే విధానాలుమింగుడు పడని వారు ఎన్నో అవమానాలకు అవహేళనలకు గురిచేసినా మొక్కవోని ధైర్యంతో, అచంచల ఆత్మవిశ్వాసంతో పులే వేసిన ఆనాటి ముందడుగు నాడుగృహాలకే పరిమితం చేసిన మహిళలను నేడు గ్రహాంతరాలు దాటి ముందుకు సాగుటకు ఆకాశమంత ఎత్తు నిచ్చెన వేసిందని కీర్తించారు. పూలే జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుటకు అధికారిక ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సునన్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి, జనవరి 3 (ప్రజా జ్యోతి):
చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, యు.వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో 2025 సంవత్సర డి.టి.ఎఫ్. గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లు ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి , అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు కానుగంటి రాజమౌళి, జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య హాజరైనారు. రాజిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు నెరవేర్చి, కేజీబీవీ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. ఉద్యోగ భద్రత లేని చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి కానీ తొలగిస్తామని అనడం భావ్యం కాదన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులు త్వరగా విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీ.ఏ. లను త్వరగా విడుదల చేయాలని , పూర్తి మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమం లోమండల డి.టి.ఎఫ్. నాయకులు ఏం.శ్రీకాంత్, ఎం. శ్రీనివాస్ ,కే. శ్రీధర్ రెడ్డి ,పి.వీరేశం, ఎండి షరీఫ్, కృష్ణ ,సత్యనారాయణ, సమత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...

సుల్తానాబాద్,జనవరి 3 (ప్రజా జ్యోతి) : సావిత్రి బాయి పూలే 192 వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా కందారా తాలూక లోని నయాగావ్ గ్రామంలో జన్మించారు. సావిత్రి బాయి పూలే భారతదేశం లోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పడిన సంఘ సంస్కర్త, మహిళా చైతన్య మూర్తి అని కొనియాడారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని,సామాజిక ఉద్యమకారిణి గా అంతకుమించిన మానవతా వాది గా సేవలందించిన సాహస వీర నారీమణి సావిత్రి బాయి పూలే ఆమె జీవితం నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఆమె జన్మదినం రోజు మహిళ ఉపాధ్యాయనీల దినోత్సవం గా జరుపుకోవడం

ఆనందనీయమని,తెలంగాణ ప్రభుత్వం అధికారంగా జన్మదినం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు

చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి):
జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. రుక్మాపూప్రభుత్వత్వ ఆదర్శ పాఠశాలలో ఎస్పై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ- సైన్సు- డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి):
చొప్పదండి లోని డా.బి. అర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగరాజు

అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ మహేష్,మండల అధ్యక్షులు గంగరాజు, జనరల్ సెక్రటరీ లు అరవింద్,క్రాంతి, రాజాలింగం, రత్నం,డేవిడ్, మదు,విజయ్ కుమార్, సుధీర్, లచ్చయ్య, రజాక్, జహంగీర్, లక్ష్మణ్, అంజయ్య, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్,ఎల్లయ్య, చిరంజీవి, బాబు, వినయ్, ప్రదీప్,నరేష్, హరీష్, శ్రీనివాస్, రాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 3, ప్రజా జ్యోతి.
జగిత్యాల పట్టణ 16వ వార్డు లో 20 లక్షల నిధులతో,1వ వార్డులో 20

లక్షల నిధులతో సీసీ రోడ్డు,డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ లు కూతురు రాజేష్, కూసరి అనిల్,కౌన్సిలర్ లు,వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

దరూర్ వాగులో చేపల వలకు చిక్కిన కొండ చిలువ

జగిత్యాల ,జనవరి 3 ,ప్రజా జ్యోతి
జగిత్యాల మండలంలోని ధరూర్ వాగులో చేపల వేటకు వెళ్లిన మత్స్య కారులకు చేపలు పడుతుండగా చేపల వలకు చిక్కిన కొండచిలువ .

మత్స్యకారులు చేపల వేట కోసం వాగులో ఉంచిన వలలో చిక్కుకున్న కొండచిలువ ఇది గమనించిన మత్స్య కారులు స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించగా, అటవీ అధికారులు, మత్స్యకారులు వల నుంచి బయటకు తీసి అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

నూతన సంవత్సరం సందర్భంగా కలిసిన గ్రామ నాయకులు

ప్రజా జ్యోతి: జగిత్యాల, జనవరి 3
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ నాయకులు నూతన సంవత్సర

సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, అనుమల్ల మల్లేశం ,బొమ్మకంటి గంగాధర్,ఆడెపు మహేష్, పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ"

చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్యపల్లి అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. కార్యక్రమానికి

ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షత వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ లింగ వివక్షత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి వివరించారు. పిల్లల పెరుగుదల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయురాలు వసంత, అంగన్వాడి టీచర్ కడారి సరోజ, మంజుల, స్రవంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే

కరీంనగర్ బ్యూరో,జనవరి 3,(ప్రజాజ్యోతి)
మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలురూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయిపూలె జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఎదుల్లా రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ 37 వ డివిజన్ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, జిల్లా నాయకులు అనుమల్ల ఉమశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించినారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పాల్వంచ/ జనవరి 03(ప్రజా జ్యోతి) :
పాల్వంచ లో, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశాలను అనుసరించడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ ఆధ్వర్యంలో ఘనంగా

నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ%ొ%సావిత్రిబాయి తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేను 1840లో వివాహమాడిందని, నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు, జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైందని, అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిందని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె. మాధవి మాట్లాడుతూ ,అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో,ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి,1848 మే 12 న దేశంలో బహుజనులకు మ్నెట్టమ్నెదటి పాఠశాల ప్రారంభించారని కొనియాడారు. అనంతరం కళాశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అరుణ కుమారి, డి. రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, సూపరింటెండెంట్ విజయ ప్రసాద్, కొండలరావు, పారెల్లి శ్రీనివాస్ పొట్లపు శ్రీనివాసరావు, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, డాక్టర్ ఎన్ శ్రీదేవి, విమల, మాధవి, పర్వీన్, కావ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పాల్వంచ/ జనవరి 03(ప్రజా జ్యోతి) :
భద్రాద్రి జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండ్ జి. భాస్కరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యాభివృద్ధికి నిరంతరం పాటు పడిన మహిళా చైతన్య మూర్తి అని, బాల్య వివాహాలు

మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి బలమైన ఉద్యమాన్ని నడిపించి మహిళోద్ధరణ కు విశేషంగా సావిత్రిబాయి పూలే కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ సలహాదారులు పి.పుష్పలత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

జూలూరుపాడు/ డిసెంబర్ 3(ప్రజా జ్యోతి) :
జూలూరుపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని అధికారుల ఆదేశాల మేరకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని సుమారు 20 మంది ఉపాధ్యాయులను పూలే జన్మదినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకట నరసయ్య, ఉపాధ్యాయులు రామ్ శెట్టి శ్రీనివాసరావు ,చలమాల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంఎస్ ఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు

భద్రాచలం టౌన్/ జనవరి 3(,ప్రజాజ్యోతి) :
సావిత్రి బాయి పూలె 193 వ జయంతి వేడుకలు మహాజన మహిళా సమైక్య, మాదిగ మహిళ సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షతన స్థానిక అంబెద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు . ముందుగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నేత డాక్టర్ భాను ప్రసాద్, బహుజన నేత అంబేద్కర్ వాది ఈటె

రాజేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పాల్గొని పూలే మదర్ ఆఫ్ ది నేషన్, భారత జాతి మాత అని,భారత దేశంలో స్వదేశీ ఉద్యమ ప్రారంభకురాలని,దేశంలో తొలిసారిగా మహిళలకు పాఠశాలలు ప్రారంభించి చదువు చెప్పిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. వితంతు బ్రాహ్మణ గర్భవతి మహిళలకు ఆశ్రయమేర్పరచి పురుడుపోసి , ఓ వితంతువుకు పుట్టిన కొడుకునే స్వంత కొడుకుగా సాదుకున్న మాతృమూర్తి అని అన్నారు. బాల్య వివాహం , పరువు హత్యలను ఎదురించి కులాంతర వివాహాలు , వితంతు పునర్వివాహాలు నిర్వహించిన మార్గదర్శి అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే. సావిత్రిబాయి పూలే దంపతుల జీవితం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొచర్ల కుమారి, కొప్పుల నాగమణి, మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ, తిప్పనపల్లి సమత మాదిగ,ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి మాదగ, మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

రోడ్డు భద్రత ఒక నినాదం కాదు..ఒక జీవన విధానం..
మద్యం సేవించి వాహనాలు నడపొద్దు.
డ్రైవర్లు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి
అతివేగం ఎంతో ప్రమాదకరం,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్..

పాల్వంచ/ జనవరి 03(ప్రజా జ్యోతి):
పాల్వంచలో 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను రవాణా శాఖ

పాల్వంచ, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డ్రైవర్లు, ఒనర్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు భీమ్ సింగ్, ఫరూక్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు. డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.
వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు. మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు. ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని, తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు. వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ్స్ వెహికిల్ ఒనర్స్ అధ్యక్షులు వెంకట్, డ్రైవర్లు,ఓనర్లు రవాణా శాఖ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

భద్రగిరిలో భక్తుల కోలాహలం

నృసింహ రూపుడైన భద్రాద్రి రామయ్య
దర్శనానికి బారులుదీరిన భక్తులు.. నేడు వామనావతారంలో దర్శనం

భద్రాచలం/జనవరి 3,(ప్రజాజ్యోతి) :
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో వైకుంఠ

ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగవ రోజైన శుక్రవారం స్వామివారు నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి మూలమూర్తులకు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను నరసింహావతారంలో అలంకరించి బేడా మండపం లో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు 200 పాశురాల ప్రబంధాలను పఠించారు. నరసింహావతారంలో ఉన్న స్వామి వారిని ప్రత్యేక పల్లకీపై కోలాట ప్రదర్శనలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం నుంచి ఊరేగిం పుగా తీసుకొచ్చి మిథిలా స్టేడియంలో వేంచేపు చేశారు. నరసింహావతారంలో ఉన్న స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. అర్చకులు అవతార విశిష్ట తను వివరించారు. స్వామివారు భక్తుల పూజలం దుకున్న అనంతరం తిరువీధి సేవ గావించారు.

గ్రామరక్షకుడిగా స్వామివారు..

నరసింహావతారంలో ఉన్న స్వామివారిని గ్రామ రక్షణార్థం తిరువీధి సేవ కొనసాగించడం ఈ అవతారం ప్రత్యేకత అని వేదపండితులు తెలిపారు.

గ్రామంలోకి ఎలాంటి దుష్టశక్తులు రాకుండా, ఎలాంటి ఆపదలు సంభవించకుండా ఉండేందుకే నరసింహావతారంలో స్వామి వారు పురవీధుల్లో సంచరిస్తారని వివరించారు. నరసింహావతారంలో రెండు ముఖాలు కలిగి ఉండి భక్తులకు దర్శనమివ్వ టం ఈ అలంకార విశిష్టత అని తెలిపారు. ఆ తర్వాత స్వామివారిని అంతరాలయంలోకి తీసుకెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వామనావతారంలో..

ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి శనివారం వామనావతారంలో దర్శనమివ్వనున్నారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామన రూపంలో వెళ్లి మూడు అడుగులు దానం గా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండో అడుగుతో ఆకాశాన్ని, మూడో అడుగును బలి తలపై మోపి త్రివిక్రముడవుతాడు. ఈ అవ తారాన్ని దర్శించడం వల్ల గురుగ్రహ బాధలు తొలుగుతాయని ప్రతీతి.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు :పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తీసుకొవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు,

జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలు

జూలూరుపాడు/ జనవరి 3 (ప్రజా జ్యోతి) :
మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను వామపక్ష నాయకులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించచారు. ఈ సందర్భంగా వామపక్షాల

నాయకులు మాట్లాడుతూ.. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రబాయి పూలే అని కొనియాడారు. ఓ మహిళ తన నిర్ణయాలు తానే తీసుకోవాలంటే విద్య అవసరమని పేర్కొన్నారు. మహిళల విద్య కోసం 1948, జనవరి ఒకటవ తేదీ తొమ్మిది మంది విద్యార్థులతో పాఠశాల స్థాపించి బాలికల విద్యకు ఆధ్యులయ్యారని పేర్కొన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయని, సమాజంలో అంటరానితనం, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి, మహిళలను చైతన్యవంతులను చేయడంలో ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు.. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ,సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోత్ ధర్మ , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావు, మండల నాయకులు రాయల సీద్దు, కంచిపోగు నరసింహారావు, గార్లపాటి వెంకట్, అభిమిత్ర,ఆలగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మా కోరికలను పరిగణీలోకి తీసుకోవాలి

ప్రజా జ్యోతి మధిర :
మధిర డివిజన్లో ఉన్నటువంటి లారీలకు డ్రైవర్లుగా పనిచేస్తున్నాము కానీ ఇప్పుడున్న నిత్యవసర ధరలు విద్య వైద్యం పరిగణలోకి తీసుకుంటే మా

కుటుంబాలు దయనీయంగా మారాయి కాబట్టి యాజమాన్యాన్ని డ్రైవర్లుగా మేము కోరుకునేది రోజువారి కూలీ 800 ఆరు రూపాయలు కమిషన్ డైలీ బేటా వంద రూపాయలు ఇవ్వాలని యాజమాన్యాన్ని ప్రాధేయపడుతున్నాము కానీ మా పట్ల మొండివైఖరి చూపిస్తున్నారు మేము అడిగేది గొంతెమ్మ కోరికలు కాదు న్యాయపరమైన కోరికలు మాత్రమే కోరుకుంటున్నాము. యాజమాన్యం మా యందు దయవుంచి మా ఈ కోర్కెలను పరిష్కరించాలని మా తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమ్మెలో అధ్యక్షులు రామాల జయరాజు ఉపాధ్యక్షులు వాడపల్లి నాగరాజు సెక్రెటరీ మువ్వా కోటేశ్వరరావు కమిటీ సభ్యులు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో ఘనంగా మట్టా జన్మదిన వేడుకలు

పాఠశాలకు గ్యాస్ పోయి నోట్ బుక్స్ పంపిణీ చేసిన రామ్మోహన్.

సత్తుపల్లి జనవరి3 ప్రజా జ్యోతి.
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను,మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకుల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఈ

జన్మదిన వేడుకలను ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి అందరూ మట్టాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తూరు గ్రామానికి చెందిన గొర్లమారి రామ్మోహన్ రెడ్డి మట్టా జన్మదిన వేడుకలు సందర్భంగా 45 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనానికి గ్యాస్ కావాలని కోరగా,ఆయన గ్యాస్ పొయ్యి,సిలిండర్ ఉచితంగా అందజేశారు. రెడ్డి ఫర్నిచర్ అధినేత రామ్మోహన్ రెడ్డి సేవలను చూసి పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకు చల్లగుండ్ల నరసింహారావు,దేశి రెడ్డి వెంకట్రామిరెడ్డి,మేక సతీష్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, దేశ్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మ రెడ్డి కేశవరెడ్డి,బొమ్మా రెడ్డి వెంకట్ రెడ్డి, కనమత రెడ్డి కేశవరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి,చిలుకూరి నరసారెడ్డి, అయినంపూడి శ్రీనివాసరావు, అయినంపూడి నాగు,కాసిని వెంకటేశ్వరరావు, చింతల కృష్ణారెడ్డి,గద్దల రంగారావు, మరియు మట్టా అభిమానులు కాంగ్రెస్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

రాయల రాము ఆధ్వర్యంలో తల్లాడలో ఘనంగా దయానంద్ జన్మదిన వేడుకలు..

భారీగా రక్తదానం చేసిన యువకులు, శిబిరం విజయవంతం..

తల్లాడ, జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును ఆయనతోపాటు తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి,

దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమి రెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన యువకులు రక్తదానాన్ని చేశారు. అనంతరం రాయల రాము మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఏడాదిలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మిగతా గ్యారంటీలను కూడా అమలు చేసి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు, సామినేని రామ అప్పారావు, గోవిందు శ్రీనివాసరావు, తాళ్ల జోసెఫ్, కటికి కిరణ్ కుమార్, మూకర ప్రసాదు, తాళ్ల

వెంకటేశ్వర్లు, వెంకటాచారి, తడికి మల్ల వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య, అయినాల నరసింహారావు, కోసూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ నైతిక విలువల తో కూడిన విద్యనందించాలి

–జిల్లా సెక్రోరియల్ అధికారి రామస్వామి

రాయపోల్ జనవరి 3 ప్రజా జ్యోతి

సమతుల పౌష్టికాహారంతోనే విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందించాలని జిల్లా సెక్రెటరీ అధికారి రామస్వామి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194 జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ (పౌష్టికాహార పండగ) నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మనం తినే ఆహార పదార్థాలలోనే మన ఆరోగ్యం దాగి ఉంది. ఈ విషయాన్ని పిల్లలందరికీ

తెలియజేయడానికి వివిధ రకాలైనటువంటి మూడువందలకు పైగా వంటకాలను పిల్లలచే వారి తల్లిదండ్రుల సహాయంతో తయారు చేయించి కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, జంక్ ఫుడ్ లకు సంబంధించిన పౌష్టికాహారలు పండుగలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి పాఠశాల అభివృద్ధికి సహాయపడిన ఆస్ట్రేలియా ఎన్నారై దంపతులు వుడెం విజయలక్ష్మి– మైపాల్ రెడ్డి, సింగపూర్ ఎన్నారై దంపతులు జంగం సారిక – ప్రవీణ్ గౌడ్,నరేందర్ రెడ్డి పాఠశాలకు విచ్చేసి 1000 నోటుబుక్స్,పలకలు,పరీక్ష ప్యాడ్లు,రెండు గ్రీన్ బోర్డ్స్, కంప్యూటర్ సిపియు, ఎంఈఓ కార్యాలయానికి డిజిటల్ గడియారం, తల్లిదండ్రులు లేని కస్తూరి చరణ్,కస్తూరి రిత్విక లకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితోపాటు గ్రామ యువకులు కూడా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. సావిత్రిబాయి పూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎన్నారై దంపతులకు ఇతర దాతలకు పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, పిఆర్టియు మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రాజగోపాల్ రెడ్డి నిర్మల మేరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్ స్రవంతి మంజుల శృతి, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, గ్రామస్తులు ఆంజనేయులు, మల్లేశం,రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

చిన్నకోడూర్, జనవరి 3 (ప్రజా జ్యోతి): మండల పరిధి మేడిపల్లి గ్రామంలోని జెడ్.

పి .హెచ్. ఎస్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం ,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మోద్దు.. తాగోద్దు

– తిమ్మాపూర్ గ్రామస్తుల తీర్మానం

జగదేవపూర్:డిసెంబర్03(ప్రజాజ్యోతి)

గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మోద్దని, తాగొద్దని జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామస్తులు శుక్రవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు

మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మడంతో చాలా గొడవలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే చాలామంది మద్యానికి బానిసలుగా పచ్చని సంసారంలో చిచ్చులు రేగుతున్నాయని స్పష్టం చేశారు. అందుకు గ్రామస్తులమంతా కలిసి ఒక తాటిపైకి వచ్చి గ్రామంలో మద్యం అమ్మోద్దు తాగొద్దని తీర్మానం చేసినట్లు తెలిపారు. మద్యం అమ్ముతే రూ. 5 లక్షల జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. అలాగే ఎవరైనా మద్యం కొనుగోలు చేస్తే పదివేల జరిమాన విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా దొంగ చాటున మద్యం అమ్మితే ఆ సమాచారాన్ని గ్రామస్తుల దృష్టి తీసుకువస్తే వారికి ఐదు వేల రూపాయలు ప్రోత్సహకం అందిస్తామని చెప్పారు. మద్యం లేని మధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని పేర్కొన్నారు. తీర్మాన పత్రాన్ని జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ కూడా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

సైనిక్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

చొప్పదండి ,జనవరి 3 (ప్రజా జ్యోతి): రుక్మాపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేశారు. మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి పూల మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కల్నల్ కె సి రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

తన 24 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇంత దుర్భరమైన గ్రామాన్ని చూడలేదన్న మంత్రి జూపల్లి

నిత్యం ప్రాణాలతో చలగాటమాడుతున్న భూత్పూర్ ముంపు గ్రామ ప్రజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ రాజ్యంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం మఖ్తల్ మండలం భూత్పూర్ ముంపు బాధిత గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుందని ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మక్తల్ మండలంలోని భూత్పూర్ ముంపు గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలో ఇల్లిలు తిరిగి గ్రామస్తులు పడుతున్న కష్టాలు, ఇబ్బందులను చూసి చలించిపోయారు. ముంపు గ్రామంలో ప్రజల దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, ఇళ్ళల్లో పాములు, తేళ్లు, ఊరి మధ్య బావిలో మొసలి ఉన్నా.. ప్రాణాపాయ స్థితిలో గ్రామస్తులు దినదిన గండంగా బతుకుతున్నారని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రికి వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తాను 24 సంవత్సరాలుగా రాజకీయాలలో రాజకీయాలలో ఉన్నానని, కానీ ఇంతటి హృదయ విషాదకర వాతావరణ%శీ% కలిగిన గ్రామాన్ని ఎక్కడ చూడలేదన్నారు. 20 ఏళ్లుగా ఇలాంటి దుర్భర స్థితిలో జీవనం సాగిస్తున్న గ్రామస్తుల ఓపికకు దండం పెడుతున్నానన్నారు. ఈ పరిస్థితి నుంచి తక్షణమే బయటపడాల్సిన అవసరం ఉందని, మన జిల్లా నాయకుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని, రాష్ట్రంలో దేశంలో ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం తమదన్నారు. ప్రజల బాధలు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ తో భూత్పూర్

ముంపు గ్రామం గురించి మాట్లాడానని మంత్రి తెలిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి ఒక కుటుంబానికి 200 గజాలకు తగ్గకుండా 30 ఫీట్ల రోడ్డుతో కలిపి ఎన్ని ఎకరాల స్థలం అవసరమో గుర్తించి వెంటనే భూసేకరణ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ తో చర్చించి ఈ వారంలోనే భూత్పూర్ ముంపు గ్రామంపై సమీక్ష చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. భూత్పూర్ ముంపు గ్రామ ప్రజల విషయంలో తాము పట్టు వదలని విక్రమార్కుడిలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల పాటు తమకు పనిచేసే సమయం దొరకలేదని, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు, రెండు పర్యాయాలు అసెంబ్లీ సమావేశాలు కొనసాగడంతో సమయం దొరకలేదని తెలిపారు. భూత్పూర్ ముంపు గ్రామ ప్రజల సమస్య పరిష్కారం విషయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎంతో తపనతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో సన్నిహితంగా ఉంటారని మంత్రి తెలిపారు. కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలు తెలపలేని పరిస్థితి ఉందని, ఇక్కడంతా అశుభమే కనిపిస్తోందని, ఈ కొత్త సంవత్సరంలో మీ కష్టాలు తీరుతాయని, మరోసారి గ్రామానికి వచ్చి శుభాకాంక్షలు చెబుతానని, మీ కష్టాలు ఈ కొత్త సంవత్సరంలో తీరాలని మంత్రి ఆకాంక్షించారు. కాగా అంతకుముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ముంపు గ్రామాన్ని చూడడానికి ఏ మంత్రి రాలేదని, తొలిసారిగా మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చారని, ఇక్కడి ప్రజల జీవన దుస్థితిని చూసిన ఆయనకు కళ్ళల్లో నీళ్ళు తిరిగే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాను ఈ ఎన్ సీ లో మాట్లాడితే మంత్రి నిజమా అని అడిగారని, కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా గ్రామంలో తిరిగిన మంత్రి కి ప్రజల పరిస్థితి అర్థమైందని తెలిపారు. 120 జీవో పెండింగ్ పడిందని, ఇది వరకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కూడా ఈ ముంపు గ్రామాన్ని చూపించడం జరిగిందన్నారు. వార్ పుట్టింగ్ తో గ్రామాన్ని గట్టెక్కించాలని మంత్రిని కోరారు.

44 కోట్ల రూపాయలతో అమృత్ జలపథకం

మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే మహిళా శక్తి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో దుకాణ సముదాయం ప్రారంభం

రాష్ట్రంలోని మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు ప్రారంభించిన మంత్రి

ప్రతి అమ్మాయి చదువుకోవాలి

అమ్మాయిల చదువుతో కుటుంబంలో అనేక మార్పులు వస్తాయి

సంగారెడ్డి , జనవరి 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిది సంగారెడ్డి పట్టణం లో పురపాలక శాఖ ఆధ్వర్యం లో పట్టణం లో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పం తో 44 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకాన్ని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని రాష్ట్రంలో చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా షాపింగ్ కాంప్లెక్స్ ను, స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన కార్యక్రమము , మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మొట్టమొదటి మహిళా పెట్రోల్ పంపును మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సమాఖ్య సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో పథకాలు చేపట్టినప్పటికీ మహిళల్లో అనుకున్న స్థాయిలో ఆర్థికంగా ఎదగలేకపోతున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు .అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళ క్యాంటీన్ల ఏర్పాటు ,పెట్రోల్ పంపు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు లాంటి పథకాలను చేపట్టిందన్నారు. మహిళా శక్తి పథకాన్ని



మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి అమ్మాయి ఉన్నత చదువులు చదవాలన్నారు మహిళలు చదువుకుంటే కుటుంబాల్లో పెను మార్పులు సంభవిస్తాయన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కుటుంబంలో మహిళలు చదువుకుంటే ఆర్థిక స్థిరత్వం కలుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు ప్రభుత్వ కాంట్రాక్టులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తాం అని మహిళలు ముందుకు వచ్చే విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం కలెక్టరెట్ కార్యాలయాల లో 11 అంబులెన్సు వాహనాలకు మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపు, మహిళ షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల్లో ఇప్పటికే మహిళలకు ప్రభుత్వం 50% రిజర్వేషన్ కల్పించిందని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రానున్నట్లు ఎంపీ తెలిపారు దీంతో మహిళలు రాజకీయంగా కూడా రాణించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలుగా పోటీ చేయడానికి మహిళలు ఇప్పటి నుండే ముందుకు రావాలన్నారు. మహిళలు ఆత్మనూన్యతా భావం నుండి బయటపడాలన్నారు . టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో పెట్రోల్ పంపు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం మహిళలకు ఆర్థిక అభివృద్ధికి వాదం చేస్తుందన్నారు షాపింగ్ కాంప్లెక్స్ ను పెట్రోల్ పంపులు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు మహిళ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు అందుబాటులో ఉండన్నట్లు తెలిపారు వారి సమస్యలతో దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కోసం చేపట్టిన మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు జిల్లా కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ రాష్ట్రంలోనే మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళలకు మొట్టమొదటి పెట్రోల్ పంపు జిల్లాలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో ఎన్నో మంచి పథకాలు ఉన్నాయన్నారు. వాటిని జిల్లాలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈవెంట్ ప్రోగ్రాం నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు . మహిళలకు శిక్షణ ఇచ్చి బ్యాంకు లింకేజీల ద్వారా లోన్ ఇవ్వడం మహిళలు ఎదగడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో డిమాండ్ ఉన్న

యూనిట్స్ నెలకొల్పి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు పిల్లలు పెద్ద పెద్ద యూనిట్లు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు ఆర్థికంగా ఎదగడానికి ఆదాయం పెంపొందించుకునే మార్గాలు సూచించుకోవాలని ఇతరులకు ఆదర్శంగా నిలబడాలని పేర్కొన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ ఏర్పాటు ద్వారా మహిళల కలలు సహకారం అయిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి హరీష్ రావు మహిళా సమాఖ్య షాపింగ్ కాంప్లెక్స్ కోసం రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు, అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన 75 లక్షలకు అదనంగా 29 లక్షలు మహిళా సమాఖ్య ద్వారా ఖర్చుచేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం గర్వించదగ్గ రాష్ట్రంలోనే మొదటి పెట్రోల్ పంపు తన సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళ శక్తి పథకంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ,కార్పోరేషన్ చైర్మన్లు , అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి రామ్ ఇప్పిలి , కార్పోరేషన్ చైర్మన్లు , సి డి సి చైర్మన్లు సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు

రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొందపెట్టింది

మొదటిపేజీ తరువాయి..

విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ రూ. 500, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇది రైతు డిక్లరేషన్ వాగ్దానాలు అని కేటీఆర్ గుర్తు చేశారు.

కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమ్మె విరమణ

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి,

ఇతర అధికారులు పాల్గొన్నారు. ఉద్యోగ ప్రతీకరణ మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి సీతక్కతో సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు.'మీరు మారండి.. సమాజాన్ని మార్చుదాం.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం' అని డీడబ్ల్యూలకు మంత్రి సీతక్క ఉద్బోధించారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలకు బెల్స్ ప్రొవైడ్ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయానికి బడి గంట మోగించిన తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో ఉదయం 9 గంటలకు బెల్ మోగించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా సంక్షేమ అధికారులు టీచర్లు ఆయాలతో సమావేశాలు నిర్వహించి లోటుపాట్లపై నివేదికలు సమర్పించాలని అన్నారు. ఎక్కడ లోపాలు లేకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ ప్లే స్కూళ్లను మించిపోయేలా పని చేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఎల్కేజీ యూకేజీకి లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ పాఠాలను బోధిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

చైనాలో మరో వైరస్ వ్యాప్తి

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్

ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువని అంటున్నారు. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి.వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది.

మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

మొదటిపేజీ తరువాయి..

నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు.

జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967